RNI No.: APTEL/2022/83523

# వసంత ప్రభ

తెలుగు దిన పత్రిక

సంపుటి (Volum) -04 సంచిక (Issue)-71 విజయవాడ బుధవారం 03 సెప్టెంబర్ 2025 పేజీలు : 4 వెల : రూ. 2/-

**విలేకర్లు కావలెను**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా ప్రచురితమవుతూ పాఠకుల ఆదరణ పొందుతున్న ప్రభ తెలుగు దిన పత్రికలోకి విలేకరులను ఆహ్వానిస్తున్నాం. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు బ్యూరో ఇన్‌చార్జులు, స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల స్థాయి విలేకర్లు కావలెను.

ఎడిటర్ :9494181170

## అల్పపీడనం ఎఫెక్ట్..తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

**అమరావతి, హైదరాబాద్, ప్రభ ప్రతినిధి :** వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని.. దీంతో రాబోయే 24 గంటల్లో అదే ప్రాంతంలో మరింతగా బలపడే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ఆ తర్వాత 24 గంటల్లో పశ్చిమ వాయువ్య దిశ నుంచి ఒడిశా మీదుగా అల్పపీడనం కదిలే అవకాశం ఉందని.. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. శ్రీకాకుళం నుంచి ఏలూరు జిల్లా వరకు అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు ప్రఖర్ జైన్.

# లాజిస్టిక్స్ కేంద్రంగా రాష్ట్రం

**'ఈస్ట్‌కోస్ట్ మారిటైం లాజిస్టిక్స్' సమిట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**పోర్టు, కార్గో హ్యాండ్లింగ్ కంపెనీల ప్రతినిధులతో భేటీ**

**ఏసీఎఫ్ఐ ఏపీ చాప్టర్‌ను ఆవిష్కరించిన సీఎం**

**విశాఖపట్నం ప్రభ ప్రతినిధి** 'అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన లాజిస్టిక్స్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నాం. తూర్పుతీర మారిటైం లాజిస్టిక్స్ గేట్‌వేగా మారేందుకు ఏపీ అత్యుత్తమ ప్రదేశం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఉత్తరాది రాష్ట్రాలతో పాటు పొరుగునున్న తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక కార్గోనూ ఏపీ పోర్టుల ద్వారా పంపేలా కార్యాచరణ చేపడుతున్నామన్నారు. మంగళవారం విశాఖలో నోవోటెల్ హోటల్‌లో మారిటైం బోర్డు, జీఎఫ్ఎస్‌టీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఈస్ట్‌కోస్ట్ మారిటైం లాజిస్టిక్స్ సమిట్'కి ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత వివిధ కార్గో హ్యాండ్లింగ్ కంపెనీల సీఈఓలతో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ఆరు స్టార్టప్ కంపెనీల స్టాళ్లను పరిశీలించి ప్రతినిధులతో మాట్లాడారు. మారిటైం లాజిస్టిక్స్‌కు సంబంధించి రెండు పుస్తకాలను, ఎయిర్ కార్గో ఫోరం ఆఫ్ ఇండియా (ఏసీఎఫ్ఐ) ఏపీ చాప్టర్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. త్వరలో ఏపీలో లాజిస్టిక్స్ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయనున్నట్లు ప్రకటించారు. 15-20 మందితో అడ్వయిజరీ బాడీ ఏర్పాటుచేసి, ఆరునెలలకోసారి సమావేశమై పోర్టుల అభివృద్ధికి సూచనలు, సలహాలు తీసుకుని ఓ పాలసీ తయారు చేస్తామన్నారు. జీఎస్‌డీపీలో లాజిస్టిక్ రంగం వాటా 3 శాతానికి పెంచుకునేందుకు అవకాశం ఉందన్నారు. తక్కువ వ్యయంతో సరకు రవాణా చేస్తేనే ప్రయోజనాలుంటాయని, ప్రస్తుతం ప్రపంచ రవాణా వ్యయం 8% ఉంటే, దేశంలో 13% ఉందన్నారు. 'ప్రస్తుతం ఏపీలో 6 పోర్టులుండగా, మరో నాలుగు త్వరలోనే పూర్తవుతాయి. పోర్టు కార్గో ద్వారా 69 మిలియన్ టన్నుల ఇనుప ఖనిజం, 11 మిలియన్ టన్నుల బొగ్గు, 5.5 మిలియన్ టన్నుల ఎరువులు రవాణా అవుతున్నాయి. సముద్ర రవాణాపరంగా దేశంలోనే ఏపీ రెండోస్థానంలో ఉంది. పోర్టులకు అనుసంధానంగా మూడు పారిశ్రామిక కారిడార్లున్నాయి. గోదావరి ద్వారా అంతర్గత జలరవాణాతో మహారాష్ట్ర ప్రభుత్వం కూడా కార్గో రవాణా చేయాలని భావిస్తోంది. కాకినాడ-చెన్నై మధ్య ఉన్న బకింగ్‌హామ్ కాల్వను ఆధునికీకరించబోతున్నాం' అని చంద్రబాబు తెలిపారు. సీఈఓలతో భేటీ సమయంలో డ్రోన్ ఎయిర్ కార్గో దక్షిణాఫ్రికాలో విజయవంతమైందని, ఇక్కడ అమలుచేస్తే విజయవాడ నుంచి హైదరాబాద్‌కు రవాణా ఖర్చు కేజీకి రూ.80 అవుతుందని సీఎం దృష్టికి ఒకరు తీసుకొచ్చారు. దీనిపై చంద్రబాబు మాట్లాడుతూ... కర్నూలులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. వ్యవసాయం, వైద్య ఆరోగ్యం, వరదల సమయంలో డ్రోన్లను వినియోగిస్తున్నట్లు తెలిపారు. విశాఖ,




అమరావతి, తిరుపతిని రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు ఎయిర్ కార్గో రవాణాకు అనుకూలంగా మారుస్తామన్నారు. డ్రోన్ ఎయిర్ కార్గోపైనా పరిశీలిద్దామన్నారు. 'పోర్టులతో విమానాశ్రయాలు, రహదారులు, రైలు మార్గాలను అనుసంధానించేలా 'కనెక్టివిటీ మాస్టర్‌ప్లాన్' రూపొందిస్తాం. పోర్టులకు అనుసంధానంగా టౌన్‌షిప్‌ల ఏర్పాటుకు ప్రణాళికలు చేస్తున్నాం. మూలపేట, మచిలీపట్నం, కాకినాడ, రామాయపట్నం పోర్టు వద్ద టౌన్‌షిప్‌ల కోసం పదివేల ఎకరాల భూమి ఉంది. దుగరాజపట్నం సహా వివిధ ప్రాంతాల్లో షిప్‌బిల్డింగ్, నౌకల మరమ్మతులు, షిప్ రీసైక్లింగ్, కంటెయినర్ల తయారీ పరిశ్రమలకు అవకాశం ఉంది. 90శాతం బల్క్ కార్గోగా ఉంది. దానిని కంటెయినర్ కార్గోగా మార్చాలి. పోర్టులు గ్రీన్ హబ్స్‌గా మారేలా ప్రణాళిక చేస్తున్నాం. భారత్ 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ తయారు చేయాలనుకుంటే ఏపీ 160 గిగావాట్లు అందించేందుకు సిద్ధంగా ఉంది' అని పేర్కొన్నారు. 'ఏపీలో లింక్డ్ రైల్ టెర్మినల్స్ ఏర్పాటుకు అవకాశం ఉంది. రైల్ కార్గోతో అన్ని పోర్టులనూ అనుసంధానం చేస్తాం. రైలుకార్గోలో ఉత్తరాది రాష్ట్రాలతోపాటు బంగ్లాదేశ్ విషయంలో ఉన్న పాలసీ సమస్య పరిష్కరిస్తాం. త్వరలో బుల్లెట్ రైలు రాబోతోంది. హైదరాబాద్, చెన్నై, అమరావతిని కలపబోతోంది. భోగాపురంతో పాటు మరిన్ని అంతర్జాతీయ విమానాశ్రయాలు ఏపీలో వస్తాయి. పీపీపీ మోడ్‌లో ఎయిర్‌పోర్టులు వచ్చాయి. ఇదే తరహాలో రహదారులు రానున్నాయి. గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (జీఎఫ్ఎస్‌టీ) వైస్‌ఛైర్మన్ ఠక్కర్‌తో కలిసి ఈ సంస్థను ఏర్పాటుచేశా. జీఎఫ్ఎస్‌టీ చేస్తున్న కృషి అభినందనీయం' అని చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, డీఎస్‌బీవీ స్వామి, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సవాళ్లున్నా తగ్గేదేలే

**ఏప్రిల్-జూన్‌లో 7.8% వృద్ధి సాధించాం**

**10 సెమీకండక్టర్ ప్రాజెక్టుల్లోకి రూ.1.58 లక్షల కోట్లు**

**సెమీకాన్ ఇండియా సదస్సులో ప్రధాని మోదీ**

**తొలి దేశీయ తయారీ చిప్ ఆవిష్కరణ**

**దిల్లీ:** త్వరలోనే భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. భారత్ అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. అందుకు ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో సాధించిన జీడీపీ వృద్ధి గణాంకాలే నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. దిల్లీలోని యశోభూమిలో 'సెమీకాన్ ఇండియా 2025' సదస్సును ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'ప్రపంచ వ్యాప్తంగా అనిశ్చితులు, ఆర్థిక సవాళ్లున్నా తొలి త్రైమాసికంలో మన దేశం 7.8 శాతం వృద్ధి రేటు సాధించింది. ఈ సదస్సులో 50 దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొనడం సంతోషంగా ఉంది. ప్రపంచ దేశాలకు భారత్‌పై నమ్మకం పెరిగింది. సెమీ కండక్టర్ల రంగంలో ప్రపంచ దేశాలు మనతో కలిసి వస్తున్నాయి. మన దేశం త్వరితగతిన సరికొత్త శిఖరాలు అధిరోహిస్తోంది' అని అన్నారు. అమెరికా విధిస్తున్న సుంకాలను ఉద్దేశిస్తూ ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతరుల ఆర్థిక స్వార్థం వల్ల మనకు ఎన్ని అడ్డంకులు ఎదురైనప్పటికీ భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని తెలిపారు. భారత్‌పై అమెరికా భారీగా పన్నులు విధిస్తున్న నేపథ్యంలో ప్రధాని మాటలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందన్నారు. అంతర్జాతీయంగా అనిశ్చితులు ఉన్నా భారత్ మాత్రం స్థిరంగా అభివృద్ధి వైపు ముందడుగు వేస్తోందన్నారు. ప్రపంచంలోని వివిధ కంపెనీలు మేకిన్ ఇండియా కోసం భారత్‌కు తరలి రావాలని.. ఇక్కడి నుంచి ప్రపంచం కోసం తయారీ చేపట్టాలని పిలుపునిచ్చారు. భారత్‌లో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, విధానాల్లో పారదర్శకత వంటి పలు మార్పులు చోటుచేసుకున్నాయన్నారు. వృద్ధి కేవలం ఒక రంగానికి పరిమితం కాకుండా అన్ని రంగాల్లోనూ కనిపిస్తోందన్నారు. భారత్‌లో తయారైన ఉత్పత్తులను వినియోగిస్తున్నట్లు ప్రపంచ దేశాలన్నీ చెప్పుకొనే రోజు త్వరలోనే వస్తుందని పేర్కొన్నారు. ఇండియా సెమీకండక్టర్ మిషన్ తదుపరి దశలో 18 బిలియన్ డాలర్ల (సుమారు రూ.1.58 లక్షల కోట్ల) 10 సెమీకండక్టర్ ప్రాజెక్టులు మన దేశంలో రాబోతున్నాయని మోదీ వెల్లడించారు. డిజైన్ అనుసంధానిత ప్రోత్సాహక(డీఎల్ఐ)పథకం లక్ష కోట్ల డాలర్ల అంతర్జాతీయ చిప్ మార్కెట్‌ను సైతం అందిపుచ్చుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సెమీకాన్ ఇండియా సదస్సులో కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, జితిన్ ప్రసాద, దిల్లీ సీఎం రేఖా గుప్తా తదితరులు పాల్గొన్నారు. మేకిన్ ఇండియా తొలి మైక్రో చిప్‌ను ప్రధాని మోదీకి కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ అందించారు. సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థను పెంపొందించడమే లక్ష్యంగా కేంద్రం చర్యలు తీసుకుంటోందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

# ఎరువుల సరఫరాపై రైతులకు ఆందోళన వద్దు

**యూరియా బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన చర్యలు**



**విజయవాడ,ప్రభ ప్రతినిధి** రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. డిమాండ్ కంటే అదనంగానే నిల్వలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎరువులు బ్లాక్ మార్కెట్ కు తరలి పోకుండా కఠినంగా వ్యవహరించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఉద్యాన పంటలు, ఎరువుల లభ్యత, మార్కెటింగ్ శాఖపై సమీక్ష నిర్వహించారు. ఇ-క్రాప్ ద్వారా రాష్ట్రంలో ఎంత మేర ఏ పంటలు సాగు అవుతున్నాయి. ఎరువుల వినియోగం ఎంత జరుగుతుందన్న లెక్కలు తీయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నిరంతర పర్యవేక్షణ ద్వారా సమస్య రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈసారి 2.02 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా అయ్యిందని.. వాస్తవ డిమాండ్ కంటే అదనంగా నిల్వలు ఉన్నాయని అధికారులు వివరించారు. గతంతో పోలిస్తే ఈసారి 91 వేల మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా వచ్చినట్టు తెలిపారు. ఇక డిఏపి 51,700 మెట్రిక్ టన్నుల మేర వచ్చిందని.. గత ఏడాదితో పోలిస్తే 16 వేల మెట్రిక్ టన్నులు ఇది అదనమని అధికారులు సీఎంకు తెలిపారు. కాంప్లెక్స్ ఎరువులు కూడా ప్రస్తుత ఏడాదిలో 2.72 లక్షల మెట్రిక్ టన్నుల మేర వచ్చిందని వివరించారు. గతంతో పోలిస్తే 1.20 లక్షల మెట్రిక్ టన్నులు ఇది అదనమని తెలియచేశారు. దీనిపై స్పందించిన సీఎం రాష్ట్రంలో ఎరువుల లభ్యత ఇంతగా ఉన్నా.. కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని.. ఇంటిగ్రేటెడ్ ఫెర్టిలైజర్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా యూరియా వినియోగం కూడా లెక్కించాలన్నారు. రసాయన ఎరువులు, పురుగు మందుల రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఆ మేరకు వాటి వినియోగం తగ్గించేలా రైతుల్లో అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. పంటల సాగులో రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించిన రైతులకు రాయితీలు ఇచ్చే అంశంపై ప్రణాళికలు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఎవరు ఎంత వినియోగిస్తున్నారనే అంశాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఎప్పటికప్పుడు రైతు సేవా కేంద్రాల ద్వారా కూడా ఎరువుల వినియోగంపై గణాంకాలు నమోదు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 11 ఉద్యాన పంటలకు సంబంధించి సాగు వ్యయానికి తగినట్టే ఆయా పంటలకు కనీస ధర వచ్చేలా చూడాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్ట పోవడానికి వీల్లేదని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. ఉల్లి పంట మొత్తాన్ని కొనుగోలు చేయాల్సిందిగా అధికారులకు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు చేసిన ఉల్లిని స్థానికంగా కమ్యూనిటి హాళ్లను తీసుకుని ఆరబెట్టాలని సీఎం సూచనలు జారీ చేశారు. ఇప్పటి వరకూ హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లకు సంబంధించి రూ.54 కోట్ల రూపాయలను చెల్లింపులు జరిగాయని .. మరో రూ.59 కోట్లు చెల్లించాల్సి ఉందని తెలిపారు.

## దిల్లీకి వరద ముప్పు

**దిల్లీ:** దేశ రాజధాని దిల్లీలో కురుస్తున్న భారీ వర్షాలకు యమునా నది ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తుండటంతో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. యమునా నది పాత రైల్వే వంతెన వద్ద మంగళవారం సాయంత్రానికల్లా నది గరిష్ఠ ప్రమాద స్థాయి అయిన 205.33 మీటర్లు దాటి 206.03 మీటర్ల స్థాయిలో ప్రవహిస్తోంది. వరద పరిస్థితుల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలను ఖాళీ చేయించే ప్రక్రియ ప్రారంభమైంది. భారీ వర్షాల కారణంగా పలు లోతట్టు ప్రాంతాలు ఇప్పటికే జలమయం అయ్యాయి.

## బీఆర్ఎస్ పార్టీ నుండి

# ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్

**హైదరాబాద్ ప్రభ ప్రతినిధి** తెలంగాణాలో బీఆర్ఎస్ పార్టీ వ్యవస్తాపకుడు కేసీఆర్ కుమార్తె: ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పార్టీ అధికారికంగా బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి టీ రవీందర్ రావు, పార్టీ క్రమశిక్షణ వ్యవహారాల బాధ్యుడు సోమ భరత్ మంగళవారం ప్రకటన విడుదల చేశారు. క్రమశిక్షణ ఉల్లంఘన కింద పార్టీ నుండి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సస్పెండ్ చేశారు. ప్రస్తుతం కవిత నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. ఎమ్మెల్సీ కవిత ఇటీవలి కాలంలో ప్రవర్తిస్తున్న తీరుతెన్నులు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు బీఆర్ఎస్ పార్టీకి నష్టం కలిగించే రీతిలో ఉన్నందున పార్టీ అధిష్టానం ఈ విషయాన్నీ తీవ్రంగా పరిగణిస్తున్నది. పార్టీ అధ్యక్షులు కేసీఆర్ కవితను తక్షణం పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారని బీఆర్ఎస్ పార్టీ పేర్కొంది. కవిత కొంతకాలంగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న సంగతి తెలిసిందే. పార్టీ లైన్ దాటి కవిత పలు సందర్భాల్లో వ్యాఖ్యానించారు. కేసీఆర్ వెంట దెయ్యాలు ఉన్నారని గతంలో ఆమె వ్యాఖ్యానించారు. ఆ తర్వాత మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై కూడా బహిరంగ విమర్శలు చేశారు. తాజాగా కాళేశ్వరం రిపోర్టుపై స్పందిస్తూ.. హరీశ్‌రావు, సంతోష్ రావుపై ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. కవిత వ్యాఖ్యలు పార్టీకి తీవ్ర నష్టం కలిగించే విధంగా ఉన్నాయని భావించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కవితను సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. కాగా పార్టీ నుంచి సస్పెండ్ చేశాక ఎమ్మెల్సీ పదవి కూడా ఎందుకంటూ కవితవ్యాఖ్యానించారు.



# సంపూర్ణతా అభియాన్ సారథులకు ఘన సత్కారం

**ఆకాంక్షిత మండలాల ప్రగతికి నీతి ఆయోగ్ పట్టం**

**అధికారులకు బంగారు పతకాలు, ప్రశంసా పత్రాలు ప్రదానం**

**రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్**

**ఈ విజయం కోహినూర్ లాంటి కలెక్టర్ పనితీరుకు దక్కిన గౌరవమని ప్రశంస**

**విజయవాడ,ప్రభ ప్రతినిధి** జిల్లాలోని కేంద్రం ప్రకటించిన ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు ఆకాంక్షిత మండలాలు.. ఆదర్శ మండలాలుగా ప్రపంచం ముందు, భారతదేశం ముందు సగర్వంగా నిలవాలని, కోహినూర్ లాంటి కలెక్టర్ లక్ష్మీశ నేతృత్వంలోని అధికార యంత్రాంగం కృషివల్లే ఈ రెండు మండలాలకు నీతి ఆయోగ్ బంగారు పతకాలు లభించాయని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్‌మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. 2023లో ప్రధానమంత్రి ఆకాంక్షిత బ్లాక్స్ కార్యక్రమంలో సంపూర్ణతా అభియాన్ సమ్మాన్ సమరోహ్ కార్యక్రమం మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగింది. మంత్రి సత్యకుమార్ యాదవ్.. 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్, జిల్లా కలెక్టర్ డాక్టర్. జి.లక్ష్మీశ తదితరులతో కలిసి ప్రగతిలో భాగస్వాములైన అధికారులు, సిబ్బందికి బంగారు పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ముఖ్య అతిథులు కలెక్టర్ లక్ష్మీశను ప్రత్యేకంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఏర్పాటుచేసిన స్టాళ్లను సందర్శించారు. ఆకాంక్ష హాట్‌లను ప్రారంభించారు.



# సంపాదకీయం

## పవన్ చేసిన పని జగన్ కూడా చేస్తే ?

: రాజకీయాల్లో నిరంతరం మార్పు అవసరం. ఎవరు ఏమిటి అన్నది కూడా ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ముఖ్యం. అన్నింటికీ మించి ఇది ప్రజలతో కూడుకున్న రంగం. ప్రజలతో నడిచే వారికే ఆదరణ ఉంటుంది. ఆ దిశగా పార్టీని నాయకులను ప్రజలకు చేరువ చేయడానికి అనుక్షణం కృషి చేయాల్సి ఉంటుంది. ఇక అధికారంలో ఉండే పార్టీలకు కొన్ని అడ్వాంటేజెస్, మరి కొన్ని డిస్ అడ్వాంటేజెస్ ఉంటాయి. విపక్షంలో ఉన్న పార్టీకి అయితే ఎక్కువ స్వేచ్ఛ ఉంటుంది అందువల్ల సరిగ్గా ఉపయోగించుకుంటే ఇదే సరైన సమయం అని అంతా అంటున్నారు. సేనతో సేనాని అని ఈ మధ్యనే మూడు రోజుల పాటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ పరంగా కార్యక్రమాలు నిర్వహించి వారికి బూస్ట్ ఇచ్చారు. పార్టీ గురించి వారికి చెప్పారు. అలాగే క్యాడర్ గురించి తెలుసుకున్నారు. గ్రౌండ్ లెవెల్ లో ఏమి జరుగుతోంది అన్నది ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. దాని వల్ల జనసేనలో కొత్త ఉత్సాహం వచ్చింది. అదే విధంగా వైసీపీ కూడా చేయాల్సిన అవసరం ఉందని అంటున్నారు, కార్యకర్తలతో జగన్ మీటింగులు ఎపుడు అన్న చర్చ అయితే సాగుతూ వస్తోంది. పార్టీకి జీవనాడి క్యాడర్, నాయకులు అన్న వారు పదవులు ఉంటే ఒకలా లేకపోతే మరొకలా ఉంటారు. కానీ ఆరు గాలం పనిచేసేది క్యాడర్. పైగా వారు ఒక్కసారి జెండా పట్టుకుంటే చచ్చేదాకా వదలరు. అంతటి అభిమానం వారి సొంతం. అందువల్ల క్యాడర్ ని గట్టిగా ఉంచుకోవాలి. వారి మన్ననలు పొందాలి. వారిని ఆదరించాలి. టీడీపీ ఎపుడూ చేసే కార్యక్రమం అదే. మరి జనసేన కూడా అదే దారిలో వెళ్తోంది. వైసీపీ కూడా అదే తీరున ముందుకు సాగాల్సిన అవసరం ఉందని అంటున్నారు. ప్రతీ నియోజకవర్గంలోనూ ఉన్న కార్యకర్తలతో అధినేత నేరుగా భేటీలు వేస్తే గ్రౌండ్ లెవెల్ వాస్తవాలు తెలుస్తాయని అంటున్నారు. జగన్ కి ఓటమి తరువాత కొన్ని తెలిసి వచ్చాయని అంటున్నారు. సర్వేలను నమ్ముకుని చేసిన 2024 ఎన్నికలు పుట్టెని నిండుగా ముంచాయన్నది అర్థం అయింది అని అంటున్నారు. అందువల్ల సర్వేల జోలికి అయితే ఈసారి పోదలచుకోలేదని చెబుతున్నారు ఇది మంచి విషయంగానే పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అదే సమయంలో కోటరీ నుంచి కూడా జగన్ దూరం అయితే క్యాడర్ తో బంధం గట్టిగా పెనవేసుకుంటే వైసీపీకి మంచి రోజులు వచ్చినట్లే అంటున్నారు. ఈ రోజుకీ కోటరీ జగన్ చుట్టూ ఉందని అంటున్నారు. ఆ పార్టీ నుంచి బయటకు వచ్చిన మాజీ ఎంపీ వి విజయసాయిరెడ్డి వంటి వారు కూడా విమర్శలు దాని మీదనే చేశారు. జగన్ పార్టీ క్యాడర్ ఏమనుకుంటుంది అన్నది తానే స్వయంగా తెలుసుకుని దానికి తగినట్లుగా పార్టీని తీర్చిదిద్దాలని కోరుతున్నారు. మరో వైపు చూస్తే పనిమంతులకు పెద్ద పీట వేయాలని అంతా కోరుతున్నారు. చాలా చోట్ల గత ఎన్నికల్లో పోటీ చేసిన వారికే ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. అయితే వారిలో ఎక్కువ మంది జనంలో రావడం లేదు. ఇక క్యాడర్ కి అందుబాటులో ఉండని వారు ఉన్నారు. ప్రజాదరణ విషయంలోనూ అంతగా గ్రాఫ్ లేని వారు కూడా ఉన్నారని అంటున్నారు. ఇక ప్రజా సమస్యల మీద పార్టీ కోసం పనిచేసే వారిని ఎంపిక చేయకపోతే క్యాడర్ కి నేతలకు మధ్య గ్యాప్ అలాగే కంటిన్యూ అవుతుందని అది చివరికి పార్టీకి ఇబ్బంది తెస్తుందని అంటున్నారు. అందువల్ల ఎవరిని ఇంచార్జిగా చేయాలన్న దాని మీద క్యాడర్ అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటే అంతా కలసి పనిచేస్తారు అని అపుడు పార్టీకి పూర్వ వైభవం వస్తుందని అంటున్నారు. మరి ఈ సూచనలు అన్నీ వైసీపీ అధినాయకత్వం ఆలకించి వచ్చే ఎన్నికల నాటికి పార్టీకి ఈ రోజు నుంచే సంసిద్ధం చేయాలని కోరుతున్నారు. ఆ దిశగా ఇప్పటి నుంచే బలమైన అడుగులు పడాలని అంతా కోరుతున్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**ప్రభ ప్రతినిధి బుచ్చిరెడ్డిపాళెం** పట్టణంలోని స్థానిక రామకృష్ణ నగర్లోని జనసేన కార్యాలయం లో ఏపీ డిప్యుటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మండల అధ్యక్షుడు మాధవ్, ఉపాధ్యక్షుడు ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కోవూరు నియోజకవర్గ ఇంచార్జ్ చప్పిడి శ్రీనివాసులు, టిడిపి నాయకులు మురళి, టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిప్యుటీ సీఎం పవవ్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించి ప్రజల పక్షాన నిలిచి ఎన్నో సమస్యలపై పోరాటాలు చేసారని అన్నారు. 2024 ఎన్నికలలోను కూటమి ప్రభుత్వంగా ఏర్పడి గత ప్రభుత్వ వైఫ్యాల్యాలను ఎండగట్టి ప్రజలలోకి గత ప్రభుత్వ అరాచక పాలనను తీసుకెళ్లి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేసారని అన్నారు. ఆయన అధికారంలోకి వచ్చాక ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేటున్నారన్నారు. గిరిజనులకు అండగా ఉంటు వారి సమస్యలు పరిష్కరిస్తున్నారన్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా రోడ్లు వేస్తూ ఆయన అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. నేడు ఆయన పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. రాబోయే కాలంలోను ఇలాగే ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తూ ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి జనసైనికుడు ఆయన బాటలోనే నడచి ఎప్పుడు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎంవీ శేషయ్య, బీజేపీ నాయకులు కాసా శ్రీనివాసులు, మోహన్, రామిశెట్టి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన తెలుగుదేశం నాయకులు



**రొంపిచర్ల (ప్రభ ప్రతినిధి ):** –చిత్తూరు జిల్లా,రొంపిచర్ల మండలం, మోటుమల్లెల పంచాయతీ లోని సవ్వాలోండ్ల పల్లిలో నీటి కోరతతో ఇబ్బంది పడుతున్నారని పుంగనూరు ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి (బాబూరెడ్డి) సహకారంతో ప్రభుత్వ నిధులతో బోర్ వేసి నీటిసమస్యకి శాశ్వత పరిస్తార మార్గం చూపిన మాజీ ఎంపీటీసీ అమర్నాథ్ రెడ్డిప్రజలకు అండగా ఉంటూ ఎవ్వరికీ ఎటువంటి సమస్యలు వచ్చినా ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేసారు. నీటి సాకర్యాన్ని అందించినందుకు ప్రభుత్వానికి, పుంగనూరు ఇంచార్జి చల్లా బాబూరెడ్డి కి అమర్నాథరెడ్డికి ధన్యవాదములు తెలియజేసారు ఊరి ప్రజలు.

## ఆశాడే సందర్భంగా ఆశాలకు శిక్షణ కార్యక్రమం

**పంచాయతీ పరిధిలో ప్రజా ఆరోగ్యం పై సుర్రుగా పనిచేయాలని ఆశలకు సూచించిన డాక్టర్**

**ప్రభ ప్రతినిధి సైదాపురం** సైదాపురం మండల కేంద్రంలోనిప్రాథమిక ఆరోగ్య కేంద్రం సైదాపురం నందు డాక్టర్. జనార్ధన్ ఆధ్వర్యంలో ఆషా డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో డాక్టర్ జనార్ధన్ మాట్లాడుతూ ఆషా కార్యకర్తలు కు ఎజెండా వివరించడం జరిగింది ప్రతి ఆషా గర్భవంతులు ని జాగర్తగా నెల నెల చెకప్స్ చేయించాలని వారికీ పోషణ గురించి వివరించాలని తప్పనిసరిగా వాక్సిన్స్ వేయించాలని ఎప్పటికి అప్పుడు గర్భవంతులని పర్యవేక్షిస్తూ ఉండాలని ఎవరైనా గర్భవతుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేస్తే వారిపై చర్యలు తీసుకోబడతాయని నెలలు నిండిన గర్భవంతులని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పురుడు పోసుకునే విధంగా వారిని అన్ని విధాల ప్రోత్సహించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే పురుడు విధంగా చూడాలని ఆశాలకు డాక్టర్ జనార్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమం లో రాపూరు సబ్ యూనిట్ మలేరియా ఆఫీసర్ . వెంకటేశ్వరావు పద్మ మరియు వైద్య సిబంది పాల్గున్నారు



## నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజవర్గం సైదాపురం మండలంలో డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమం

### ఘనంగా నివాళులర్పించిన వైసిపి మండల నాయకులు కార్యకర్తలు



**ప్రభ ప్రతినిధి సైదాపురం** సైదాపురం మండల కేంద్రంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా సైదాపురం మండల వైఎస్ఆర్సిపి నాయకుడు మన్నారపు రవికుమార్ యాదవ్ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గురించి మాట్లాడుతూపేదవాడి గుండె చప్పుడు తెలిసిన ప్రజా నాయకుడు,రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన అపర భగీరథుడు మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి గారి 16వ వర్ధంతి సందర్భంగా, వెంకటగిరి నియోజకవర్గం సైదాపురం మండలం లోని అన్ని గ్రామాలలో...ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పించారు.ప్రపంచం గర్వించదగ్గ మహా నేతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా గతం వర్తమానం భవిష్యత్తు ఈ మూడింటిలో ఎవరికి సాధ్యం కాని రీతిలో అటు సంక్షేమం ఇటు అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ గొప్ప పాలన అందించిన మహానుభావుడు అని మండల వైఎస్సార్సీపీ నాయకుడు మన్నారపు రవికుమార్ యాదవ్ అన్నారు ఈ కార్యక్రమం లో... అన్ని గ్రామాల నాయకులు.. కార్యకర్తలు పాల్గొని ఘన నివాళులర్పించారు

## రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది.

**ఘనంగా వై యస్ అర్ 16వ వర్ధంతి వేడుకలు.**

**వై సి పీ కన్వీనర్ అత్తిపల్లి అనుఫ్ రెడ్డి.**



**కోవూరు ప్రభ ప్రతినిధి** :రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని కూటమి ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోవూరు వై సి పీ మండల కన్వీనర్ అత్తిపల్లి అనూఫ్ రెడ్డి డిమాండ్ చేసారు. కోవూరు మండల కేంద్రంలో మంగళవారం దివంగత ముఖ్యమంత్రి వై యస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు ఘనంగ జరిగాయి. ఈ సందర్భంగా అనూఫ్ రెడ్డి మాట్లాడుతూ వై యస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసారని అయన కొనియాడారు. విద్యార్ధులకోసం ఫీజు రీ యంబర్స్ మెంట్ పథకం, రైతులకోసం ఉచిత విద్యుత్, మరియు రుణమాఫీ, అందించాడని అయన అన్నారు. పేదలకు జబ్బు చేస్తే ఆరోగ్య శ్రీ, 108 మరియు 104 పథకాలు ప్రవేశపెట్టారని అయన అన్నారు.కోవూరు నియోజకవర్గం లో మాట్లాడితే కేసులు అదేవిధంగా ప్రజాసమస్యలపై పోరాడితే కేసులు పెడుతున్నారని అయన తెలిపారు. అంతకు ముందు వై యస్ అర్ కాంశ్య విగ్రహానికి నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జట్ పీ టి సి కవరగిరి శ్రీలత, నాయకులు శివుని నరసింహులు రెడ్డి, రామిరెడ్డి మల్లి కార్జున రెడ్డి కాటంరెడ్డి దినేష్ రెడ్డి, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## మరపురాని నాయకుని 16వ వర్ధంతి (వైయస్సార్)

### వైయస్సార్సీపీ నాయకులు



**తోటపల్లి గూడూరు ప్రభ ప్రతినిధి** తోటపల్లి గూడూరు మండలంలోని మండల కేంద్ర కార్యాలయం వద్ద కల వైయస్సార్ విగ్రహానికి వైయస్సార్ సిపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైయస్సార్ "అమర్ రహే "అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు చిల్లకూరు సుధీర్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ ప్రవేశపెట్టిన ప్రతి పథకం జీవితాంతం గుర్తించుకోదగినవని, ఎందరో వైయస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ వైద్యం పొంది ప్రాణాలను నిలబెట్టుకున్నారని, 108 ద్వారా క్షణాల్లో వైద్య సహాయం అంది తమ ఆరోగ్యాలను కాపాడుకున్నారని, ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొత్తగా సాగునీటి ప్రాజెక్టులు ఏర్పాటు చేసి రైతులకు నీరు అందించి అపర భగీరధుడుగా పేరు పొందారని,ఆయన సేవలు ఎన్నటికీ మరువలేమని తెలిపారు. మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ మాట్లాడుతూ వైయస్సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి వైఎస్సార్సీపీ పార్టీ ఆవిర్భవించిందని, వైయస్సార్ కన్నా వైయస్సార్ కుమారుడైన జగన్ మోహన్ రెడ్డి ఆయన ఆశయాలను రెండంతలుగా ముందుకు తీసుకెళ్లారని,ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పథకాలన్నీ నిర్వీర్యం చేసి ముందుకు సాగుతున్నదని దుయ్యబట్టారు. మన్యం సుబ్రహ్మణ్యం గౌడ్ మాట్లాడుతూ వైయస్సార్ కుమారునిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి అదే వరవడిని కొనసాగించారని ప్రజలు వాస్తవం తెలుసుకొని తిరగబడిన వారిని కేసులతో అణగదొక్కి పిప్పి చేస్తున్నారని బడుగు బలహీనవర్గాలకు బలంగా మారతానని అన్న పవన్ కళ్యాణ్ ఏమయ్యారని మాటలు తప్ప చేతలు లేవని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వరకావిపూడి సర్పంచ్ ఇస్నాక రమేష్ రెడ్డి,తలమంచి సురేంద్రబాబు, టంగుటూరు పద్మనాభరెడ్డి, జడ్పిటిసి ఎం భేటీ శేషమ్మ ,ఎంపీటీసీ శ్రీనివాసులు,కాల్తి రెడ్డి సుబ్బారావు స్థానిక నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాపూరులో ఘనంగా వైయస్సార్ వర్ధంతి



**రాపూరు ప్రభ ప్రతినిధి** స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మనకు దూరమై16 సంవత్సరాలు అయినా పేద ప్రజల గుండెల్లో మాత్రం చిరస్థాయిగా ఉంటాడని వైయస్సార్ వర్ధంతి సందర్భంగా నెల్లూరు జిల్లా రాపూరు లో వైయస్సార్ పార్టీ నాయకులు అన్నారు. ముందుగా రరాపూరు లోని ప్రభుత్వ కార్యాలయాల కూడలిలో ఉన్న వైయస్సార్ విగ్రహం వద్దకీ వైసీపీ కేడర్ చేరుకొని, పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం నాయకులు మాట్లాడుతూ పేద ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలు తెచ్చిన నాయకుడు ఈ దేశంలోనే ఎవరు లేడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపూరు మండల వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు బొడ్డు మధుసూదన్ రెడ్డి, జిల్లా వైసిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ దందోలు నారాయణరెడ్డి, బత్తిన పట్టాభిరామిరెడ్డి, వేటూరు మురళి రెడ్డి, డాక్టర్ ఖాదర్ బాషా, పోలం రెడ్డి ప్రసాద్ రెడ్డి, డామాయి రమణయ్య వైయస్సార్ సిపి కార్యకర్తల అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## సర్వేపల్లి నివాస్ ఆధ్వర్యంలో బ్లడ్ బ్యాంక్

**రాపూరు ప్రభ ప్రతినిధి** నెల్లూరు జిల్లా రాపూరులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా జనసేన యువ నాయకుడు సర్వేపల్లి నివాస్ ఆధ్వర్యంలో మద్దెల మడుగు అయ్యప్ప గుడి ప్రాంతంలో బ్లడ్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నివాస్ సర్వేపల్లి మాట్లాడుతూ మా అధినాయకులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ప్రజలకు ఉపయోగపడే సామాజిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు రాపూరు లో బ్లడ్ క్యాంప్ నిర్వహించామని యువకులు జనసైనికులు ఉత్సాహంగా పాల్గొని రక్త దానం చేశారని, మరిన్ని ఉన్నతమైన పదవులు పవన్ కళ్యాణ్ చేరుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అనిల్ రామారావు,చామండి రాధమ్మ, మేకల వేమయ్య,బట్టు పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం చేసిన రాజారెడ్డి

**రాపూరు ప్రభ ప్రతినిధి** రాపూరు మండలం గోనుపల్లి గ్రామంలో బీసీ కాలనీ నందు మృతి చెందిన బత్తల నరసయ్య కుటుంబ సభ్యులను పరామారసించి వారికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన గోనుపల్లి టీడీపీ అధ్యక్షులు ఈగా రాజరెడ్డి.

## చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పని చేయడం అదృష్టంగా భావిస్తున్నాను

- **డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు.**
- **50 లక్షలతో గుడిపల్లి కాలువలో పూడిక తీత, ప్రొటక్షన్ వాల్ నిర్మాణాన్ని చేపడతాం.**
- **చంద్రబాబు నాయుడు స్పూర్తితో ప్రజాసేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చాను.**
- **ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.**



**ప్రభ ప్రతినిధి బుచ్చిరెడ్డిపాలెం**తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి 30 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలియ చేసారు. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో భాగంగా ఆమె బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలోని 11 వార్డులో పర్యటించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ మ్యుఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి స్పూర్తితో నిత్యం ప్రజలలో వుంటూ ప్రజాసేవ చేయడానికే రాజాకేయాల లోనికి వచ్చానన్నారు. 50 లక్షల వ్యయంతో దుర్గంధ మయంగా మారిన గుడిపల్లి కాలువలో పూడిక తీయడంతో పాటు ప్రొటక్షన్ వాల్ నిర్మాణానికి త్వరలో శ్రీకారం చుడుతానన్నారు. గుడిపల్లి కాలువ కారణంగా ప్రజలు పడుతున్న అవస్థలను గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఆమె ఆరోపించారు. మున్సిపల్, కమీషనర్ మరియు ఛైర్ పర్సన్లతో చర్చించి గుడిపల్లి కాలవ ప్రక్షాళన పనులు ప్రారంభిస్తానన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కూటమి పార్టీల నేతల సమక్షంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె పవన్ కళ్యాణ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేశారు. చంద్రబాబు నాయుడు గారు యిస్తున్న ప్రోత్సాహం కారణంగానే తాను రాజకీయాలలో రాణిస్తున్నట్టు తెలిపారు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో పని చేయడం సంతోషంగా వుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు తనకు సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణానికి మౌలిక వసతులు కల్పించి పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని హామీ యిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ డి బాలకృష్ణ, ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ ఛైర్మన్లు యారటపల్లి శివకుమార్ రెడ్డి, నస్రీన్ ఖాన్, స్థానిక కౌన్సిలర్ రాచూరి సత్యం, టిడిపి అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, టిడిపి బుచ్చి మండల గౌరవాధ్యక్షులు టంగుటూరి మల్లారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఎంవి శేషయ్య, కోడూరు కమలాకర్ రెడ్డి జనసేన నాయకులు చప్పిడి శ్రీనివాసులు, మహేంద్ర లతో పాటు బుచ్చి పట్టణ కౌన్సిలర్లు, టిడిపి యూనిట్ మరియు క్లస్టర్ ఇంచార్జీలు పాల్గొన్నారు.



# సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వెటర్నరీ రిజిస్టర్ గారికి విన్నతి.



**తిరుపతి/ ప్రభ న్యూస్/సెప్టెంబర్ 2** ఆప్కాస్ లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ సంక్షేమ పథకాలను అమలు చేయాలని గుర్తింపు కార్డును మంజూరు చేయాలని కోరుతూ ఆప్కాస్ యూనియన్ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ రిజిస్టర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆప్కాస్ రాష్ట్ర అధ్యక్షుడు జి చిన్న బాబు సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్ జయచంద్ర వెటర్నరీ యూనియన్ కార్యదర్శి బి మునిరాజు ఉపాధ్యక్షులు గంగయ్య మాట్లాడుతూ ఆప్కా సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ గత నాలుగు సంవత్సరాల నుంచి జీతాలు పెరగడం లేదు అని అన్నారు అదేవిధంగా వీరికి ఎటువంటి సంక్షేమ పథకాలు వర్తింప చేయలేదు దీనివలన చాలామంది ఉద్యోగస్తులు నష్టపోతున్నారు జీతం చక్కగా చాకిరీ ఎక్కువ అయినా వేతనాలు మాత్రం పెంచడం లేదన్నారు సంక్షేమ పథకాలు గతంలో వర్తింపవుతున్నటివి కానీ ఇప్పుడు ఆ సంక్షేమ పథకాలు వర్తింపు కాకపోవడం ఫలితంగా చాలా మంది ఉద్యోగస్తులకు రేషన్ కార్డు తొలగించడం వితంతు పెన్షన్స్ తొలగించడం పెన్షనర్స్ తొలగించడం తల్లికి వందనం రైతుబంధు ఇలా ఏవి కూడా వర్తింప కావడం లేదు అన్నారు. దీని ఫలితంగా చాలా మంది నష్టపోతున్నారు. అదేవిధంగా గుర్తింపు కార్డు లేకపోవడం ఫలితంగా పోలీసుల దగ్గర ఇతర అధికారుల దగ్గర అనేక రకాలైన ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి తక్షణమే ఈ సమస్యలను పరిష్కారం చేయాలని రిజిస్టర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ వింత పత్రం సమర్పించిన వారిలో వెటర్నరీ యూనివర్సిటీ యూనియన్ నాయకులు సుభాన్. నందకిషోర్. బాబు. మురళి నాయుడు. గురు కుమార్. మరియు యూనియన్ నాయకులు పెద్ద ఎత్తున ఆప్కా ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

# ఎన్ జే ఆర్ భవనంలో వైయస్సార్ వర్ధంతి కార్యక్రమం



**ప్రభా ప్రతినిధి.. వెంకటగిరి** వెంకటగిరి నేదుర మల్లీ నివాసంలో ఎన్ జే ఆర్ భవనంలో వైఎస్ఆర్16 వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు వైఎస్ఆర్సిపి వెంకటగిరి సమన్వయకర్త నేదురుమల్లి రాం కుమార్ రెడ్డి నేతలు నివాళు లర్పించారు ఈ సందర్భంగా రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అకాల మరణం చెంది 16 సంవత్సరములు జరిగాయి ఆయన ముఖ్యమంత్రిగా ఎన్నో పథకాలను ప్రజలకు చేరువ చేశారు ఆయన కుమారుడిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాలుగడుగులు ముందుకు వేసి రాష్ట్రంలో 36 00కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించి ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవ చేసి తండ్రికి తగ్గతనయుడుగా ప్రజారంజికమైన పాలనను అందించారు అని తెలిపారు కార్యక్రమంలో వెంకటగిరి మునిసిపాలిటీ చైర్పర్సన్ నక్క భానుప్రియ వైస్ చైర్మన్ శాతరాసి బాలయ్య కౌన్సిలర్లు నేతలు పాల్గొన్నారు అనంతరం వైఎస్ఆర్సిపి పట్టణ కమిటీలతో రామ్ కుమార్ రెడ్డిసమావేశం నిర్వహించారు పట్టణంలోని ఎమ్మార్వో ఆఫీస్ సెంటర్లో మరియు త్రిభుని సెంటర్లో ఉన్నటువంటి వైయస్సార్ విగ్రహాలకు పూలమాలు వేసి నేతలునివాళులు అర్పించారు

# వైఎస్ఆర్సిపి నూతన కమిటీలను అభినందించిన నేదురుమల్లి



**ప్రభా ప్రతినిధి.. వెంకటగిరి** ఇటీవల వెంకటగిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి పట్టణం మండలాలు నూతన కమిటీలను పార్టీ నియమించింది ఈ సందర్భంగా మంగళవారం వెంకటగిరి నే దురుమల్లి నివాసంలో ఎన్ జె ఆర్ భవనంలో వైఎస్ఆర్సిపివెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీలను అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నియమించిన నూతన కమిటీలకు దిశ నిర్దేశం సూచించారు పార్టీ మీపై ఎంతో నమ్మకంతో కమిటీలను ఏర్పాటు చేసిందని కమిటీలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రజల్లో పార్టీని ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా వారికి తెలియజేశారు పార్టీని నమ్ముకున్న వారికి పార్టీ న్యాయం చేస్తుందని తెలిపారు అందుకు నిదర్శనం ఈ కమిటీల నియామకం అని అన్నారు బాధ్యతతో కమిటీలు పనిచేయాలని రానున్న 2027 జెడ్పీఎన్నికలు లో వైఎస్ఆర్సిపిని గెలిపించాలని ఆ వైపుగా పట్టుదలతో కృషి చేయాలని ప్రబోధించారు వెంకటగిరి పట్టణం రూరల్ మండలం డక్కిలి బాలయ్యపల్లి మండలాల కమిటీలను ఆయన అభినందించారు పార్టీ వారిని కమిటీలో చేర్చినందుకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు పార్టీ వెన్నంటి ఉన్నందుకు న్యాయం చేశారని ఈ సందర్భంగా తెలిపారునేదురుమల్లి కమిటీ సభ్యులకు శాలువాలు కప్పి అభినందించారు

## పేదవాళ్ళకి దేవుడు ఆపదలో ఉన్న వారికి ఆపద్బాంధవుడు ఆయనే వైయస్సార్

### పదహారేళ్లు దాటిన మీ స్ఫూర్తి ఇంకా మా గుండెల్లో చెరగని ముద్రల బ్రతికే ఉంది వైయస్సార్

### దేవారెడ్డి సుధాకర్ రెడ్డి

### ఘనంగా వైఎస్ఆర్ 16వ వర్ధంతి వేడుకలు

**చిట్టమూరు ప్రభ ప్రతినిధి:** గౌతమ్ సిద్ధార్థ (వెంకీ) దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి వేడుకలు మంగళవారం ఆరూరు గ్రామంలో వైఎస్ఆర్సిపి నాయకులు దేవా రెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక వైసిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులతో కలిసి వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటి,స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఏకైక నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని,ఆయన పెట్టిన సంక్షేమ పథకాలు ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ ,108 అంబులెన్స్ , రైతులకు ఉచిత కరెంటు,జలయజ్ఞం వంటి పథకాలతో పేద ప్రజలకు వైయస్ రాజశేఖర్ రెడ్డి దగ్గరయ్యాడని అయితే ఆయన అకాల మరణం యావత్ రాష్ట్ర ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు.వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను ప్రజలు ఇంకా మరిచిపోలేదని, ఆయన ప్రజల గుండెల్లో అమరుడై నిలిచాడన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, భాస్కర్,అట్ల సురేష్,మల్లి మస్తాన్,పల్లం నారాయణ,నాగరాజు,రాఘవేంద్ర, కస్తూరయ్య,ముత్యాలయ్య, చిరంజీవి,రాజా,కిరణ్,రమేష్, ధనయ్య,పాల్గొన్నారు.



# స్కూటీని ఢీకొన్న టిప్పర్ యువకుడు మృతి



**పెళ్లకూరు:ప్రభ ప్రతినిధి** పెళ్లకూరు మండల పరిధిలోని 71 వ జాతీయ రహదారి అరబిందో అపార్ట్మెంట్ సమీపంలో స్కూటర్ ని టిప్పర్ ఢీకొన్న సంఘటన జరిగింది. ఈ ఘటనలో మోదుగుల పాలెం గ్రామానికి చెందిన దువ్వూరు ప్రోషన్ ఉరఫ్. చెర్రీ (18) ప్రమాద స్థలంలోనే మృతి చెందాడు. దుకాణానికి అవసరమైన సరుకులను స్కూటర్లో తీసుకొని ఇంటికి వెళుతున్న సమయంలో అరబిందో అపార్ట్మెంట్ సర్వీస్ రోడ్డులో టిప్పర్ వెనుక నుండి స్కూటీని బలంగా ఢీకొనడంతో రక్త గాయాలతో ప్రాణాలు విడిచాడు. ఈ సంఘటన తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలంలో పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చెంబేడు లో డాక్టర్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు....



**పెళ్లకూరు:ప్రభ ప్రతినిధి** పేద వాడి గుండె చప్పుడు తెలిసిన ప్రజానాయకుడు, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన అపర భగీరథుడు, దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి గారి వర్ధంతి సందర్భంగా మండలంలోని చెంబేడు గ్రామం నందు ఉన్న వైయస్సార్ విగ్రహానికి వైసీపీ మండల అధ్యక్షులు ఒబ్బు వెంకటరత్నం ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్ వైయస్సార్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బెల్లపు వెంకటరాఘవ రెడ్డి,శ్రీపురం మునిరాజ, వైసీపీ మండల ఐటీ వింగ్ అధ్యక్షులు చెంబేటి వంశీ కుమార్,వైసీపీ మండల సోషల్ మీడియా మండల అధ్యక్షులు మూరతొట్టి గణేష్ తదితరులు ఉన్నారు.

# పునబాకలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు...



**పెళ్లకూరు:ప్రభ ప్రతినిధి** పెళ్లకూరు మండలంలో పునబాక గ్రామ నందు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నివాళులర్పించిన సర్పంచి తుపాకుల చిత్ర, ఎంపీటీసీ కుమార్ స్వామి, అట్ల కృష్ణయ్య, వైఎస్ఆర్సిపి యూత్ నాయకులు కార్యకర్తలు వై ఎస్ ఆర్ సి పి అభిమానులు పెద్ద ఎత్తున ఘన నివాళి అర్పించడం జరిగింది.

# తిరుపతి జిల్లా గూడూరు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో



**ప్రభ ప్రతినిధి – గూడూర్ రూరల్** నిర్వహిస్తున్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా రాష్ట్రస్థాయి టీచర్స్ క్రికెట్ లీగ్ పోటీలు అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియం నందు మూడవరోజు తేదీ 02/09/2025 మంగళవారం నాడు ఘనంగా ప్రారంభమయ్యాయి దశరథ రామిరెడ్డి, నందిమండలం బాలకృష్ణం రాజు మూడవరోజు మొదటి మ్యాచ్ అయిన తడ వి యస్ ముత్తుకూరు క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో గత ఆరు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఉపాధ్యాయులను గుర్తించి వారికి క్రీడలను నిర్వహించడం అభినందనీయమని ప్రగతి సేవా సంస్థ మరెన్నో కార్యక్రమాలు నిర్వహించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, పిడి కరిముల్లా, ప్రగతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# డక్కిలిలో ఘనంగా డిప్యూటీ సీ.ఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**ప్రభ న్యూస్ – డక్కిలి ప్రతినిధి ( సెప్టెంబర్ 2 )** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ మంగళవారం డక్కిలిలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగింది. సందర్భంగా డక్కిలి జనసేన నాయకులు ఆధ్వర్యంలో బాణాసంచ పేల్చి, అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం చేసారు. ఈ కార్యక్రమంలో డక్కిలి మండల తెలుగుదేశం నాయకులు డక్కిలి సునీల్ రెడ్డి, పెంచలనారాయణ మరియు జనసేన నాయకులు నలుబోలు సాయి, దాసరి సునీల్, శెట్టిపల్లి సుధీర్, చరణ్, రాపూరు పెంచలయ్య(పండు), అశోక్, దాసరి అనిల్, నున్నా నవీన్ , గడ్డం సాయి, బుట్ల మునేంద్ర, మైలపల్లి రమేష్, శివారెడ్డి, శ్రీను (భీమా), సురేష్, సుదా, కంటిపల్లి సందీప్, పచ్చూరు వెంకటేష్, మరియు అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# శ్రీకాళహస్తిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ



**శ్రీకాళహస్తి : ప్రభ న్యూస్ ఆర్ సి ఇన్చార్జ్ :** శ్రీకాళహస్తిలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. బృందమ్మ కాలనీలో రూ.16 లక్షలతో డ్రైనేజీ కాలువల నిర్మాణం, ప్రాజెక్టు వీధిలో రూ. 60 లక్షల వ్యయంతో కాలువలు, డ్రైనేజీ నిర్మాణం ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గతంలో వర్షం వస్తే ఇళ్లలోకి నీరు చేరేదని, ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

# అటవీ జంతువులను వేటాడితే కఠిన చర్యలు తప్పవు

### డి.ఆర్.ఓ ప్రతాప్ రెడ్డి



**ప్రభ న్యూస్ – డక్కిలి ప్రతినిధి ( సెప్టెంబర్ 2 )** తిరుపతి జిల్లా, డక్కిలి మండలం, ఆల్తూరుపాడు బీట్ పరిధిలో అడవి ఆవులను ఈగ కోటయ్య అనే వ్యక్తి విద్యుత్ తీగలు తీసి వాటిని చంపుతున్నాడన్న సమాచారం మేరకు డక్కిలి ఫారెస్ట్ డిఆర్ఓ ప్రతాప్ రెడ్డి తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకోగా ఈగ కోటయ్య తప్పించుకుని పారిపోగా అక్కడ అటవి జంతువులను వేటాడటానికి ఉపయోగించిన విద్యుత్ వైర్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా డక్కిలి ఫారెస్ట్ డిఆర్ఓ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ డక్కిలి మండల సమీప గ్రామాలలోని వ్యక్తులు గోమాతగా కొలిచే అడవి ఆవులను కరెంటు తీసి చంపడం చాలా నేరం అని,అలాంటి వ్యక్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.మండల చుట్టుపక్కల గ్రామాలలో ప్రజలు తమ బాధ్యతగా తీసుకొని ఇలాంటి పనులు చేస్తున్న వ్యక్తుల గురించి మా అటవీ అధికారులకు తెలియజేయాలని

# డక్కిలిలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు



**ప్రభ న్యూస్ – డక్కిలి ప్రతినిధి ( సెప్టెంబర్ 2 )** తిరుపతి జిల్లా, డక్కిలి మండలంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వెంకటగిరి రాజాగారు సాయికృష్ణయాచంద్ర పాల్గొని డక్కిలి దేవుని వెల్లంపల్లి మెయిన్ రోడ్డు నందు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి డక్కిలి మండల అధ్యక్షులు చింతల శ్రీనివాసరెడ్డి,మురళి రెడ్డి,పచ్చూరు రమేష్ గౌడ్,మాదమాల నారాయణరెడ్డి, ముని రెడ్డి,వెలికల్లు మధు రెడ్డి,వేణు నాయుడు,బాలకృష్ణ నాయుడు,శేషం ప్రసన్నకుమార్,వడ్డిపల్లి చెంచయ్య,కొమ్మి కోటి నాయుడు,పొట్టేళ్ల రమణ,నావూరు యువరాజు,ప్రసాద్,శ్రీహరి రెడ్డి,కొల్లాపూడి వేణు,వైఎస్ఆర్సిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డక్కిలి మండల పార్టీ కమిటీ లో అంబేద్కర్ నగర్ ప్రసాద్

### జెనరల్ సెక్రటరీగా ఎన్నికైన నావూరు. పెంచల నరసింహులు (ప్రసాద్ )

**ప్రభ న్యూస్ – డక్కిలి ప్రతినిధి ( సెప్టెంబర్ 2 )** తిరుపతి జిల్లా, డక్కిలిమండలం లో వైస్సార్సీపీ పార్టీ లో కష్టపడ్డ వారికి సముచిత స్థానం ఉంట్తుందని,దానికి నిదర్శనంగా వైస్సార్సీపీ వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు,కష్టకాలంలో పార్టీకి,ప్రజలకు అండగా,చురుగ్గా ప్రజలతో మమేకమై పనిచేసే కార్యకర్తలను,గుర్తించి మన ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని వెంకటగిరి నియోజకవర్గం వైఎస్ ఆర్ పార్టీ ఇంచార్జి నేదురమల్లి. రాంకుమార్ రెడ్డి సూచనలు మేరకు డక్కిలి మండలంలోని మండల పార్టీ కమిటీని, డక్కిలి మండలం వైఎస్ఆర్పార్టీ అధ్యక్షులు చింతల శ్రీనివాసులరెడ్డి సూచనల మేరకు,డక్కిలి మండలంలోని వెంబులూరు పంచాయతీలోని అంబేద్కర్ నగర్ కు చెందిన, నావూరు. పెంచల నరసయ్య (ప్రసాద్ )ని డక్కిలి మండల జెనరల్సెక్రటరీ గాఎన్నికోవడం జరిగింది.నావూరు.ప్రసాద్ మీడియా తో మాట్లాడుతూ నన్ను మండలం కమిటి లో చోటు కల్పించడం నాకు చాలా సంతోషం గా ఉంది. నాకు ఈ పదవి నర్రావుల. వేణుగోపాల్ నాయుడు సూచనల మేరకు నాకు ఈ పదవి వచ్చింది అని బావిస్తూ, వైఎస్ ఆర్ పార్టీ కోసం నా వంతు కృషి నేను చేస్తానని తెలియజేస్తున్నాను.



# త్రాగునీరు లేక అల్లాడుతున్నాం అంటున్న కొత్తూరు ప్రజలు

**ప్రభ వాకాడు ప్రతినిధి** వాకాడు మండలంలో దుగరాజపట్నం పంచాయతీలోని కొత్తూరు గ్రామం ప్రజలు మంగళవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు త్రాగునీరు వదలడం లేదని 10 రోజులకు ఒకసారి నీళ్లు వదులుతున్నారనిమహిళలు ఆవేదన వ్యక్తం చేశారు వాకాడు ప్రాజెక్టు నీరు దుగరాజ పట్నం సంప్ కు వదులుతున్నారు ఆ నీటిని కొత్తూరు గ్రామానికి పంచాయతీ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి గ్రామాలకు పంపాలని ఇది పద్ధతి అని వారు అన్నారు సర్పంచ్ గ్రామ బాగోగులు కనీస అవసరాలు చూడ్డానికి కూడా రావడం లేదని నాలుగున్నర సంవత్సరం పూర్తవుతున్న గ్రామాభివృద్ధి ఏమి జరగలేదని కొత్తూరు గ్రామ ప్రజలు ఆవేదన వెలబుచ్చారు ఈమధ్య కరెంటు సమస్య కూడా ఎక్కువగా ఉందని అని ఈమధ్య వైరు తెగిపోయి మెయిన్ రోడ్డు పైన పడిపోతే బైకులు పోయే వాళ్ళు ప్రమాదం నుంచి తప్పించుకున్నా రూ విద్యుత్ శాఖ వాళ్ళు కూడా మా గ్రామాన్ని పట్టించుకోవడంలేదని అక్కడ ప్రజలు తెలిపారు వారు వాకాడు తాసిల్దార్ కు వినతిపత్రం అందజేయగా అందుకు వెంటనే స్పందించిన తాసిల్దార్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈతో ఫోన్లో మాట్లాడి సమస్యను ఈరోజు మధ్యాహ్నం మూడు గంటల కల్లా నీళ్లు వచ్చే విధంగా చేస్తామని ఆర్ డబుల్ ఎక్స్ ఏఈ తాసిల్దారుకు తెలిపారు అనంతరం డిప్యూటీ ఎంపీడీవో ఉమామహేశ్వరరావు వినతి పత్రాన్ని అందజేసి గ్రామ పరిస్థితి గురించి త్రాగునీటి గురించి విద్యుత్ గురించి వివరించారు ఆయన పంచాయతి సర్పంచ్ మౌలిక వసతులు గ్రామాల్లో చూడాల్సిన బాధ్యత ఉందని వెంటనే సర్పంచ్ తో ఫోన్లో మాట్లాడి



సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు , సర్పంచిని పత్రిక ప్రతినిధి వివరణ కోరగా పంచాయతీలో ఎక్కువగ్రామాలు ఉన్నందున వాకాడు ప్రాజెక్ట్ నీరు సంపుకి వచ్చేసరికి మధ్యలోనే ఆగిపోతున్నాయని అందుచేత వారికి లేట్ అవుతుందని వారు అన్నారు ట్యాంకులు కూడా శుభ్రం చేయలేదని ప్రజలు వారికి తెలుపుగా అవి పంచాయతీ వారి పరిధిలో వారి పరిధిలో పనులు అని సర్పంచ్ ద్వారా ట్యాంకులు క్లీన్ చేసి చేపించి మూతలు కూడా అమర్చి విధంగా చర్యలు తీసుకునే విధంగా చేస్తామని ఆయన అన్నారు ఉమామహేశ్వర రావు తెలిపారు

# రాజన్న విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన షేక్ కరీముల్లా

**శ్రీకాళహస్తి: ప్రభ న్యూస్ ఆర్ సి ఇంచార్జ్ :**ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిసందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ చిరంజీవి ముఖ్య అతిథులుగా విచ్చేశారు . ఈ సందర్భంగా కరీముల్లా మాట్లాడుతూ, రాజశేఖర్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఆనాడు పాదయాత్ర చేసి ప్రజల యొక్క అవసరాలు కష్టాలు స్వయంగా తెలుసుకుని అధికారంలోకి వచ్చిన వెంటనే సోనియాగాంధీ ఆశీస్సులతో ముఖ్యమంత్రి పీఠం అధిరోహించి వెంటనే రైతులకు ఉచిత విద్యుత్తు అదే విధంగా వైద్య ఖర్చును భరించలేని పేదలకు మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి పిల్లలందరూ కూడా ఉన్నత విద్యలు చదువుకోవడానికి ఫీజు రీయింబర్స్మెంట్ ప్రవేశపెట్టి ఈనాడు ఎంతొ మంది విద్యార్థులు మంచి ఉన్నత స్థానాల్లో ఉన్నారంటే అది రాజన్న ముందుచూపు అని ఆయన చెప్పారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిరంజీవి మాట్లాడుతూ , 108 వాహనాలను ప్రవేశపెట్టి పేద వారందరికీకూడా ఉచితంగా హాస్పటల్ కు చేరవేసే సదుపాయం చేపట్టారని కొనియాడారు. కేంద్రం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అండతో రైతులకు రుణమాఫీ చేసిన ఘనత రాజశేఖర్ రెడ్డి కి దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పేదలపాలిటీ



పెన్నిధిగా ఉంటుందని రాజశేఖర్ రెడ్డి ఆశయసాధనలో భాగంగా కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు షేక్ కరీముల్లా, షేక్ సమీర్, బహదూర్ పేట కరీముల్లా, సయ్యద్ జిలాని భాష, సూర్య యాదవ్, ఆర్ సి పి జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజానేత వైఎస్ రాజశేఖరరెడ్డి

### కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు.

**తిరుపతి /ప్రభ న్యూస్/ సెప్టెంబర్ 2**స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చేసిన సేవలు అందరికీ ఆదర్శమని నేటికీ ప్రజానేతగా అందరి గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారని కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు చెప్పారు.మంగళవారం మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్ వైఎస్సార్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే ప్రజారంజక పాలన అందించారని చెప్పారు. పేద విద్యార్థుల కోసం ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ప్రవేశపెట్టి వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేశారని తెలిపారు. అంతేకాకుండా నిరుపేదలకు నాణ్యమైన వైద్యం కోసం ఆరోగ్య శ్రీ పథకం, 108 వంటి పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని పేర్కొన్నారు. ఆయన అడుగు జాడల్లో నడస్తూ ప్రజా సంక్షేమం కోసం తపిస్తున్న పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మ కు ప్రజలు అండగా నిలవాలని పిలుపు ఇచ్చారు.ఏఐసీసీ బీసీసెల్ కోఆర్డినేటర్ కంభంపాటి మురళీ కృష్ణ, చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ ఐరాల లోకేష్ లు మాట్లాడుతూ ఈ దేశానికి కాంగ్రెస్ పార్టీ ఎందరో గొప్ప నాయకులను అందించిందని తెలిపారు. రాష్ట్ర ప్రజల సంక్షేము, అభివృద్ధి కి వైఎస్సార్ ఎంతో పరితపించారని అన్నారు.ఈకార్యక్రమంలో మాజీ పీసీసీ ప్రధాన కార్యదర్శి సుప్రజ, తిరుపతి డిస్ట్రిక్ట్ ఎస్టి విభాగం అధ్యక్షులు జ్యోతిశ్వర నాయక్, తిరుపతి సిటీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, తిరుపతి జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షులు షేక్ ఫయాజ్, తిరుపతి సిటీ కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం అధ్యక్షులు సలీముల్ల, తిరుపతి సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొడుగు చింత గోపి తదితరులు పాల్గొన్నారు.సిపిఐ పోరాటానికి కాంగ్రెస్ మద్దతుగంగిరెద్దుల కాలనీ వాసులకు ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తు సిపిఐ చేపట్టిన నిరసన దీక్షకు కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు మద్దతు ప్రకటించారు. 22 సంవత్సరాలుగా ఓటేరు వద్ద జీవిస్తున్న గంగిరెద్దుల కుటుంభాలకు తక్షణమే ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారికి న్యాయం జరిగేంతవరకు తమ మద్దతు ఉంటుందని ప్రకటించారు.



# వింగ్ టెక్ పరిశ్రమ కార్మిక కుటుంబాలను ఆదుకోవాలి: కలెక్టర్ కు వామపక్షాల వినతి.



**తిరుపతి/ప్రభ న్యూస్/సెప్టెంబర్ 2** రేణిగుంట సమీపంలోని వింగ్ టెక్ పరిశ్రమకు చెందిన 205 కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ కు విజ్ఞప్తి చేశారు. వింగ్ టెక్ పరిశ్రమ యాజమాన్యం మోసపూరితంగా ప్రవర్తించిందని, లక్స్ షేర్ పరిశ్రమకు అమ్మకానికి పెట్టి సంబంధిత సమస్యలు పరిష్కరించుకోకుండా 200 కోట్ల రూపాయల పైగా జివస్టి బకాయిలు పెట్టి కుట్రపూరితంగా వ్యవహరించిందని దీంతో కొనుగోలు చేసిన లక్స్ షేర్ కంపెనీ పరిశ్రమను తీసుకోవటానికి ముందుకు రాలేదని కలెక్టర్ కు వివరించారు. కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతూ 205 కుటుంబాలు వీధులు పాలు అయ్యేట్టుగా ప్రవర్తించారని వింగ్ టెక్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు బనాయించి కఠిన చర్యలు తీసుకోవాలని... లక్స్ షేర్ కంపెనీ ద్వారా పరిశ్రమను పునరుద్ధరణ చేపట్టాలని కందారపు మురళి విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ స్పందిస్తూ సమస్య తన దృష్టిలో ఉన్నదని కార్మికులకు నష్టం కలగని రీతిలో పరిష్కారానికి ప్రయత్నిస్తున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వి. నాగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి, సిపిఐ ఎంఎల్ నాయకులు ఆర్. హరికృష్ణ,రాధాకృష్ణ, సిఐటియు నాయకులు ఎస్. జయచంద్ర, కే వేణుగోపాల్, సాయిలక్ష్మి, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విఘ్నేశ్వరుని మహా హెూమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తనయుడు

### భక్తులకు అన్నదానం



**శ్రీ కాళహస్తి : ప్రభ న్యూస్ ఆర్ సి ఇన్చార్జ్ :**వినాయక చవితి పర్వదినాల శుభ సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉత్తరాజి శరవణ కుమార్ ఆధ్వర్యంలో కొండమీట్టలో ఏర్పాటు చేసిన విగ్నేశ్వరుని మహా హెూమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తనయుడు బియ్యపు ఆకర్ష్ రెడ్డి,దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు తదితరులు.ముందుగా విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్నా రాయల్, కంటా ఉదయ్ కుమార్, శ్రీవారి సురేష్, జీవీకే రెడ్డి, పెరుమాళ్ చౌదరి,బాల గౌడ్,బాలు,యశ్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాళహస్తి లో పేట బ్రదర్స్, కొట్టే సాయి అధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి పుట్టిన రోజు వేడుకలు.



**శ్రీ కాళహస్తి : ప్రభ న్యూస్ ఆర్ సి ఇంచార్జ్ :**జనసేన అధినేత రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు శ్రీ కాళహస్తి పట్టణంలో జనసేన పట్టణ ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి,చంద్ర (పేట బ్రదర్స్) అధ్వర్యంలో రోటరి క్లబ్ నందు రక్తదానం శిబిరం మరియు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున జనసైనికులు పాల్గొని తమ నాయకుడు పుట్టిన రోజు సందర్భంగా రక్తదానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.కొట్టేసాయి,గరికపాటి అధ్వర్యంలో చండి హెూమం, రక్తదానం శిబిరం. ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టే సాయి, కాపునాడు నియోజకవర్గ అధ్యక్షుడు గరికపాటి చంద్ర అధ్వర్యంలో ఏరియా హాస్పిటల్ నందు రక్తదానం శిబిరాన్ని స్తానికి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఏరియా హాస్పిటల్ నందు ప్రారంభించారు. పాత బస్టాండ్ వద్ద అన్నదానం కార్యక్రమాన్ని కోలా ఆనంద్ ప్రారంభించారు. అలాగే శ్రీ కాళహస్తి ఆలయంలో కొట్టే సాయి,గరికపాటి చంద్ర ఇరువురు ఉపముఖ్యమంత్రి పేరుపై చండి హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన మహేష్ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని ఘనంగా జరుపుకున్న నాయకులు



**శ్రీకాళహస్తి : టౌన్ ప్రభ ప్రతినిధి :**ఆరోగ్య శ్రీ ప్రధాత దివంగత.మాజీ ముఖ్యమంత్రి.డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని ఘనంగా జరుపుకున్న నాయకులు ఏర్పేడు మండల వైసిపి ఉపాధ్యక్షులు ముని కృష్ణారెడ్డి వైసిపి ప్రధాన కార్యదర్శి రామయ్య ఆచారి వైసిపి.సోషల్ మీడియా ఇంచార్జ్ కేశవులు యువ నాయకులు వినోదు వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు

### ప్రజల సమస్యలని పట్టించుకోని మోటుమల్లెల

## పంచాయితీ సెక్రటరీ శివకుమార్

**రొంపిచర్ల (ప్రభ ప్రతినిధి): –**గ్రామం లోని పలుచోట్లా వీధి లైట్స్ సమస్యలతో ప్రజలు సదరు గ్రామ సచివాలయ సెక్రటరీకి విన్నవించుకుంటే ఎటువంటి స్పందన లేకుండా నాయకులతో మాట్లాడుకోండి మాతో మీకేం పని అని దురుసుగా ప్రవర్తించారు. చాలా రోజులుగా వీధిలైట్లతో సమస్య ఉందని ప్రజలు తెలియజేయడంతో సమస్యను పరిష్కరిస్తారని తెలియజేయగా సమస్యను పరిష్కరించకపోగా విలేకరుల దృష్టికి తీసుకువెళ్లినా వారికి సైతం స్పందించని పంచాయతీ సెక్రెటరీ సదరు అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుని న్యాయం చెయ్యాలని ప్రజలు తెలియజేసారు.

Printed published & owned by R.VINAY D.NO 1_4/4_20 kamakotinagar Vijayawada. Krishna dist ANDHRAPEDESH. Printed at Arunodaya note bookmanufacturees P Ltd. H no 33..5..8.papaiah streetseetharamapuram Vijayawada 520002 Krishna district.ANDHRAPRADESH. Editor : R. Vinay. Executive Editor : Valipi Srinivasulu.Cell no; 9494181170 Title Code : APTEL/16168 RNI NO. 2022/83523

# వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఘన నివాళులర్పించిన మాజీ మంత్రి వెలంపల్లి మరియు తదితరులు

## విద్యార్థులకు బ్యాగులు, పేదలకు పండ్లు, అన్నదానం చేసిన మాజీ మంత్రి వెలంపల్లి









**ప్రభా ప్రతినిధి విజయవాడ**
దివంగత ముఖ్యమంత్రి మహానేత డా వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని పలు డివిజన్లలో డా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటాలకి, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు అనంతరం విద్యార్థులకు బ్యాగులు, పేదలకు పండ్లు, అన్నదానం చేసారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణించి ఇన్ని సంవత్సరాలు గడిచిన పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని, పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కారం చేశారన్నారు. విద్య,వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. చంద్రబాబు హయంలో పేదలకు చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలన సువర్ణ యుగంలా సాగిందన్నారు. వైయస్ ఆర్ పెట్టిన మంచి పథకాలు కూడా చంద్రబాబు తీసివేశారన్నారుస్థానిక 52వ డివిజన్, బ్రాహ్మణ వీధిలోని రావి చెట్టు సెంటర్ వద్ద స్థానిక డివిజన్ వైసిపి ఇంచార్జ్ తంగెళ్ల రామచంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించిన డా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు అనంతరం పేదలకు పండ్లు పంపిణి చేసారుస్థానిక బ్రాహ్మణ వీధిలోని మరుపిళ్ల చిట్టిగారి ఇంటి వద్ద వైసిపి నాయకులు పోతిన రాము ఆధ్వర్యంలో నిర్వహించిన డా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారుస్థానిక 43వ డివిజన్, ఊర్మిళ నగర్ లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద స్థానిక డివిజన్ కార్పొరేటర్ బాపతి కోటిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన డా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు అనంతరం పేదలకు పండ్లు పంపిణి చేసారుస్థానిక 43వ డివిజన్, వియంసి కళ్యాణమండపం రోడ్ లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైసిపి నాయకులు బెవర నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన డా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారుస్థానిక 35వ డివిజన్, బాప్టిస్టుపాలెం లోని వైసిపి కార్యాలయం వద్ద స్థానిక డివిజన్ కార్పొరేటర్ బలసాని మణెమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు అనంతరం పేదలకు అన్నదానం చేసారుస్థానిక 34వ డివిజన్, ఎర్రకట్ట డౌన్ లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి వద్ద స్థానిక డివిజన్ కార్పొరేటర్ బండి పుణ్యశీల ఆధ్వర్యంలో నిర్వహించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు అనంతరం పేదలకు అన్నదానం చేసారుస్థానిక 55వ డివిజన్, యర్రకట్ట వద్ద స్థానిక డివిజన్ కార్పొరేటర్ శిరంశెట్టి పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు అనంతరం పేదలకు పండ్లు పంపిణి చేసారుస్థానిక 49వ డివిజన్, ఫ్రైజర్ పేటలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద స్థానిక డివిజన్ అధ్యక్షులు గౌడిపేరు సుధీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారుస్థానిక 48వ డివిజన్, చిట్టినగర్ గౌతమ్ పబ్లిక్ స్కూల్ వద్ద స్థానిక డివిజన్ అధ్యక్షులు పిళ్ల సూరిబాబు జగ్గు, అయితా కిషోర్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు అనంతరం పేదలకు పండ్లు పంపిణి చేసారుస్థానిక 51వ డివిజన్, శ్రీనివాస మహల్ సెంటర్ లోని వైసిపి కార్యాలయం వద్ద స్థానిక డివిజన్ ఇంచార్జ్ తుపాకుల గురుమూర్తి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పేదలకు అన్నదానం చేసారుస్థానిక 54వ డివిజన్, పంజా సెంటర్ వద్ద వైసిపి నాయకులు పైడాడ శ్రీనివాసరావు, రుద్రపాటి తేజ్ కుమార్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం పేదలకు ఆహార ప్యాకెట్లను పంపిణి చేసారుస్థానిక 47వ డివిజన్, మరుపిళ్ల చిట్టి గారి పార్క్ వద్ద స్థానిక డివిజన్ కార్పొరేటర్ గోదావరి గంగ బాబు ల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిర్వహించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేసారుస్థానిక 46వ డివిజన్, మేయర్ గారి కార్యాలయం వద్ద నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నరేంద్ర ల ఆధ్వర్యంలో నిర్వహించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేసారుస్థానిక 42వ డివిజన్, శివాలయం సెంటర్ లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద స్థానిక డివిజన్ కార్పొరేటర్ పడిగిపాటి చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేసారుస్థానిక 40వ డివిజన్, భవానీపురం, బ్యాంక్ సెంటర్ లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద స్థానిక డివిజన్ కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేసారుస్థానిక 41వ డివిజన్, మసీదు వీధిలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ మొహమ్మద్ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేసారుఈ కార్యక్రమాలలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పశ్చిమ వైసిపి కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తల, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి కి దివంగత వై ఎస్ ఆర్ చేసిన సేవలు యనలేనివి.

**- కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్ కే.బాషా**



**జిల్లా ఇంచార్జ్ సెప్టెంబర్ 2(ప్రభ ప్రతినిధి):** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి దివంగత వై ఎస్ ఆర్ చేసిన సేవలు యనలేనివని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్ కే.బాషా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ఆదేశాల మేరకు దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతిని ఘనంగ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆంధ్ర రాష్ట్రానికి యనలేని సేవలు అందించారని కొని యాడారు. వైఎస్ఆర్ భౌతికంగా దూరమైనా ప్రజల గుండెల్లో ఎప్పటికి జీవించే ఉంటారని గుర్తు చేశారు. ఆనాడే దేశం లో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన స్ఫూర్తి ప్రదాత డాక్టర్ వై యస్ ఆర్ అన్నారు. ఇందులో ముఖ్యంగా ఇందిరమ్మ గృహలు, ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత కరెంట్, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్ తో పాటు అనేక సంక్షేమ పథకాలు ప్రజలు మరియు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడి చెరగని ముద్ర వేసుకున్నాయని వివరించారు.అందుకే రాజశేఖర్ రెడ్డి ని ప్రజలు నేటికి దైవం గా భావిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మనపల్లి మండలం మాజీ అధ్యక్షులు జిల్లా మైనారిటీ కార్యదర్శి పి ముబారక్ ఖాన్, శరత్ కుమార్ రెడ్డి, ఆర్ నాగరాజు, ఖాసిం వలి, సుహేల్, వెంకట రమణ, మహిళ నాయకురాలు ఈశ్వరమ్మ, సోను లు పాల్గొన్నారు.

# పీలేరు నియోజకవర్గం లో ఘనంగా డా:వై ఎస్ ఆర్ వర్ధంతి వేడుకలు.



**జిల్లా ఇంచార్జ్ సెప్టెంబర్ 2(ప్రభ ప్రతినిధి** ):అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం లో దివంగత నేత ఉమ్మడి ఆంధప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా :వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ శాసన సభ్యులు చింతల రామచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో పీలేరు నియోజకవర్గంలో పీలేరు,వాల్మీకిపురం, తరిగొండ, చింతపర్తి,జర్రావారి పల్లి, మంచూరు, కలకడ, కలికిరి, మూగలమర్రి, పాటకోట, తిమ్మాపురం, గర్నిమిట్ట, గండ బోయనపల్లి, జిల్లేలమంద మొదలగు చోట్ల వై ఎస్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.కొన్ని చోట్ల అన్న ప్రసాద వితరణ గావించారు.

# మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ సమీక్షా సమావేశం



**ప్రభ మరిపెడ** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని,మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ సమీక్షా సమావేశానికి మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ నాగేశ్వరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రతి గర్భిణీ మొదటి మూడు నెలల్లో ప్రభుత్వ దవాఖానలోనే నమోదు కావాలని, ప్రసవాలు కూడా ప్రభుత్వ దవాఖానల్లో జరగేలా చూడాలని సూచించారు. ప్రతి బుధవారం, శనివారం జరిగే పిల్లల టీకా కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించి, ప్రతిదీ ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని ఆదేశించారు.అదేవిధంగా టిబి బాధితులను గుర్తించి వారికి నిరంతరం మందులు అందజేయాలని, బిపి, షుగర్ వంటి అసంక్రమిక వ్యాధులతో బాధపడుతున్న వారికి అవసరమైన మందులు అందించాలని తెలిపారు. తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్లకు రక్త నమూనాలు క్రమం తప్పకుండా పంపాలని సూచించారు.ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే పాటించడంతో పాటు సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి గుగులోతు రవి, పల్లె దవాఖాన సిబ్బంది స్వామి, సిరి, సాయిశ్రీ, ఝాన్సీ, ఉపేంద్ర, సతీష్, సౌజన్య, అఖిల, తరణి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కమల, ఫార్మసిస్ట్ మంగమ్మ, సూపర్వైజర్ కృష్ణ, ఆచార్యులు, సుదర్శన్, లక్ష్మి, మాధవి, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య, ఏఎన్ఎమ్స్, తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలు మేకలకు నట్టల మందుతో పాటు అన్ని రకాల వ్యాక్సిన్లు అందజేయాలి.

**గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్.**

**మాటేడు పోలేపల్లి గ్రామాలలో జిఎంపిఎస్ సభ్యత్వ నమోదు.**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి(తొర్రూరు) సెప్టెంబర్ 02 (ప్రభ):** గొర్రెలు మేకలకు నటల మందు తో పాటు అన్ని రకాల వ్యాక్సిన్లు మందులు ప్రభుత్వం పంపిణీ చేయాలని గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం (జిఎంపిఎస్) జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ డిమాండ్ చేశారు.మంగళవారం మండలంలోని మాటేడు పోలేపల్లి గ్రామాల సొసైటీ అధ్యక్షులు బొల్లం వెంకన్న, పెద్దబోయిన రామ్మూర్తి ల ఆధ్వర్యంలో జిఎంపిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.గతంలో వెటర్నరీ హాస్పటల్లో అన్ని రకాల మందులు వ్యాక్సిన్లు అందజేసేవారని ప్రస్తుతం గొర్రెలు మేకలకు ఎలాంటి మందులు అందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గొర్ల కాపర్లు గొర్రెలు మేకలకు మందులు కొనలేక ఎన్నో ఆర్థిక ఇబ్బందులతో సతమతమ వుతున్నారని ప్రభుత్వం స్పందించి అన్ని రకాల మందు లు అందజేసి గొర్ల కాపరులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య,గజ్జి యాకయ్య, బొల్లం సాయికుమార్,బొల్లం లింగయ్య,బొల్లం రాములు, ఉప్పలయ్య,విష్ణు,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

**స్కూల్ విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేసిన కార్పొరేటర్లు**




**ప్రభ ప్రతినిధి విజయవాడ** జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఈరోజు 48, 51 ,53 డివిజన్ల కార్పొరేటర్ల అత్తులూరి ఆదిలక్ష్మి పెదబాబు మరుపిళ్ళ రాజేష్ మహదేవ్ అప్పాజీ ఆధ్వర్యంలో నెహ్రూ బొమ్మ సెంటర్లోని రాజా హై స్కూల్ వద్ద అంగరంగ వైభవంగా వేడుకలు జరగడం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా విజయవాడ పార్లమెంట్ ఇంచార్జ్ అమ్మిశెట్టి వాసు జనసేన పార్టీ నాయకులు ఎస్ ఎన్ మూర్తి జైన్ సేవాదళ్ సభ్యులు, చింతలపూడి సత్యనారాయణ పాల్గొని వారి చేతుల మీదుగా మరియు జన సైనికులు చేతుల మీదుగా గత విద్యా సంవత్సరంలో అత్యున్నత ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు ఉపకార వేతనాలను పంపిణీ చేశారు అనంతరం మూడు డివిజన్లోని శానిటరీ సిబ్బందిని సత్కరించి వారికి వర్షాకాలంలో ఇబ్బందులు లేకుండా రెయిన్ కోట్లను పంపిణీ చేశారు అలాగే నాయి బ్రాహ్మణ సోదరులకి 30 షాపులు వాళ్లకి అవసరమైన సెలూన్ కిట్లను అందించారు అనంతరం కేక్ కట్ చేసి పేదలకు చీరలు దుప్పట్లు పంపిణీ చేశారు అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజుని ఘనంగా నిర్వహించడం జరిగింది



# గుర్రంకొండలో జనసేనాని జన్మదిన వేడుకలు.



**జిల్లా ఇంచార్జ్ సెప్టెంబర్ 2(ప్రభ ప్రతినిధి** ):ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పవన్ కళ్యాణ్ పేరిట కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. పవన్ కళ్యాణ్ కు జేజేలు కొడుతూ కేరింతలు పెట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ, బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ ఇలాంటి జన్మదిన వేడుకలు ఇంకెన్నో జరుపుకోవాలని ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఈ సందర్భంగా వక్తలు కోరుకొన్నారు.

# ఉదయగిరి మండలంలో వర్షం

**:ఉదయగిరి (ప్రభ ప్రతినిధి ):**ఉదయగిరి మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం రాత్రి 8 గంటల నుంచి మోస్తారు వర్షం కురుస్తోంది. ఈ వర్షం వల్ల తీవ్ర ఎండల నుంచి ప్రజలకు ఉపశమనం లభించింది. నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరు, చేజర్ల, సంగం, కావలి మండలాల్లో కూడా మోస్తారు వర్షం కురుస్తోంది. అయితే, ఈ అకాల వర్షం వల్ల ప్రజలు, చిరు వ్యాపారస్తులు కొంత ఇబ్బంది పడుతున్నారు.

# పత్తి దిగుమతుల పై బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం 11శాతం సుంకాలు తగ్గించడం సామ్రాజ్యవాద దేశాలకు తల ఒగ్గడమే ఎస్.కే.యం.



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి/ సెప్టెంబర్ 02 (ప్రభ)**సంయుక్త కిసాన్ మోర్చా ఎస్.కె.ఎం మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ కమిటీ సమావేశం కామ్రేడ్ కనుమంత రెడ్డి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎస్.కె.యం జిల్లా కమిటీ కన్వీనర్ గుజ్జు దేవేందర్ పాల్గొని మాట్లాడుతూ. ఇటీవల కాలంలో కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం పత్తి దిగుబడుల పై 11 శాతం సుంకాలను తగ్గించిందని దీనివలన భారతదేశంలో విస్తృతంగా పండిస్తున్న పత్తి రైతులకు గుద్దలు పెట్టు లాంటిదని దీనివలన పత్తి రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతారని దీనిని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా పత్తి రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తూ సామ్రాజ్యవాద దేశాల దిగుమతులకు ఎలాంటి అడ్డంకులు లేకుండా వాళ్ళ పాద సేవ చేస్తున్నాడని వాళ్లకు తల ఒగ్గి ఇలాంటి రైతు వ్యతిరేక నిర్ణయాలు అమలు చేస్తున్నాడని దీనిని ఎండ గట్ట డం కోసం ప్రభుత్వాలకు బుద్ధి చెప్పడం కోసం సంయుక్త కిసాన్ మోర్చా ఎస్.కె.యం జాతీయ రాష్ట్ర జిల్లా కమిటీలు ఆందోళన దేశవ్యాప్తంగా నిర్వహించడం కోసం నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ప్రధాన డిమాండ్లు ఒకటి పత్తి దిగుమతులపై తగ్గించిన 11శాతం సుంకాలను వెంటనే ఎత్తివేయాలి. పత్తి ఒక క్వింటాకు పదివేల 75 రూపాయలు చొప్పున చెల్లించాలని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ మొత్తం పత్తిని సిసిఐ కొనుగోలు చేయాలి.రైతులం దరి రుణమాఫీలను ఏకకాలం లో వెంటనే మాఫీ చేయాలని ఆత్మహత్య చేసుకున్న రైతుకు 25 లక్షల ఎక్స్గ్రేషియాను చెల్లించాలని.తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడడానికి కేంద్ర ప్రభుత్వమే ప్రధాన బాధ్యత వహించాలని రాష్ట్రాలను నిందించడం వరకే కేంద్రం పనిగా ఉందని ఇలాంటి రైతు వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా మానుకోవాలని లేనట్లయితే ఎస్.కె.ఎం ఆధ్వర్యంలో ఆందోళనకు పూనుకోవాల్సి వస్తుందని ఇప్పటికే నిర్ణయాలు తీసుకోవడం జరిగినది. సెప్టెంబర్ మూడవ తేదీ అన్ని మండల కేంద్రాలలో ఎస్.కె.యం ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించు కుంటూ తహశీల్దారులకు పత్తి రైతుల సమస్యలపై వినతి పత్రాలు అందజేయాలి. సెప్టెంబరు నాలుగు నుండి తొమ్మిది వరకు గ్రామాలలో విస్తృతంగా పత్తి రైతులతో రచ్చబండ కార్యక్రమాలు నిర్వ హించాలి .గ్రామపంచాయతీలలో కార్యదర్శిలకు పత్తి రైతులతో వినతి పత్రాలు అందజేయాలి. సెప్టెంబర్ 10వ తారీఖున మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉదయం 10 గంటలకు స్థానిక వ్యవసాయ మార్కెట్ నుండి తహశీల్దార్ ఆఫీస్ వరకు నిరసన ర్యాలీని చేపట్టాలని ఉమ్మడి జిల్లాలలో పత్తి రైతులతో ప్రాంతీయ సదస్సులు నిర్వహించాలని పిలుపును ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో ములుకూరు జగ్గన్న,మేక వీరన్న,కనుమంత రెడ్డి భాస్కర్ రెడ్డి,నల్లపు సుధాకర్,ఆవుల కట్టన్న తదితరులు పాల్గొన్నారు.

# పీలేరు పట్టణంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**జిల్లా ఇంచార్జ్ సెప్టెంబర్ 2(ప్రభ ప్రతినిధి):**ఉమ్మడి చిత్తూరు జిల్లా పీలేరు పట్టణంలో జనసేన పార్టీ అధినేత, ప్రజా నాయకుడు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కలప రవి ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు.మొదటగా పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇందులో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు యువత అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం పీలేరు క్రాస్ వద్ద పేద ప్రజలకు అన్నదానం నిర్వహించి, వారికి భోజనాన్ని వడ్డించారు. తదుపరి పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి హర్షాతిరేకాల మధ్య వేడుకలు కొనసాగించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పీలేరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి బెజవాడ దినేష్ హాజరై కార్యకర్తలను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ రాజకీయాల్లోకి వచ్చినది పదవుల కోసం కాదు, ప్రజల కోసం. ఆయనకు వ్యక్తిగత లాభాల కంటే ప్రజల సమస్యల పరిష్కారం ముఖ్యం. జనసేన పార్టీ ప్రజాస్వామ్య విలువల కోసం, సాధారణ మనిషి హక్కుల కోసం పోరాడే పార్టీ. రక్తదానం, అన్నదానం లాంటి సేవా కార్యక్రమాలు ఆయన ఆలోచనల ప్రతిబింబం. మనం ఈ పండుగను కేవలం కేక్ కట్ చేసే స్థాయిలోనే కాకుండా, ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాల రూపంలో జరుపుకోవడం ద్వారా పవన్ కళ్యాణ్ కు నిజమైన గౌరవం నివాళి అర్పిస్తున్నాం. ప్రతి కార్యకర్త ఆయన ఆలోచనలను తమ జీవితాల్లో ఆచరణలో పెట్టాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మోహన్ కృష్ణ, ఉపాధ్యక్షుడు గురు మోహన్, ప్రధాన కార్యదర్శి ధన శేఖర్, కార్యదర్శి రాజేష్, పట్టణ అధ్యక్షుడు నరేష్, అలాగే పార్టీ నాయకులు సుధాకర్, మణి, ధనంజయ, సుబ్రహ్మణ్యం, సుబ్బరాజు, నాగరాజా, చందు, మధు, వెంకటరమణ, మునిరాజా తదితరులు పాల్గొన్నారు.

# గణపతి మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రజా సేవకుడు మేకల నాగన్న



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి (కురవి) సెప్టెంబర్02 (ప్రభ):**రాజోలు గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో విఘ్నేశ్వరుడి సన్నిధానంలో జరిగిన మహా అన్నదాన కార్యక్రమానికి హాజరై మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మేకల నాగన్న. ఈ సందర్భంగా నాగన్న మాట్లాడుతూ. మా గ్రామంలోని మహాగణపతి నవరాత్రుల సందర్భంగా ఏడవ రోజు పురస్కరించుకొని 1500లకు పైగా భక్తులకు గ్రామ ప్రజలకు అన్నదాన ప్రసాదం వడ్డించే విధంగా అన్ని విధాలుగా కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న సర్వశక్తి సంపన్నుడైన పార్వతి దేవి ముద్దుల పుత్రుడు మహాగణపయ్య నవరాత్రి పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. సకల దేవతలను పూజించే ముందు మొదటి పూజ వినాయకునికి చేస్తేనే మిగతా దేవతల ఆశీర్వాదాలు లభిస్తాయని. కోరిన కోరికలు తీరుతాయని బ్రహ్మ విష్ణు మహేశ్వరులు విగ్నేష్ మహా రాజుకి వరం ప్రసాదించారు. మొదటి పూజ గణపయ్యను పూజించకుంటే ఏ పూజ అయిన సిద్ధించదని సకల దేవతలు వారికి వరం ఇచ్చారని అన్నారు. ఈ నవరాత్రులు ఆయనని పూజించుకోవడం మాకు మహా ఆనందంగా ఉందని అన్నారు. పంటలు బాగా పండాలని, చిన్నపిల్లలు పెద్దలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలి.

**కాళేశ్వరం అవినీతి పై సీబీఐ విచారణను స్వాగతిస్తున్న సిపిఐ.**
**యూరియా కొరతపైహా కేంద్రం ప్రభుత్వం లాలూచీ రాజకీయాలు మానుకొని నిర్ణీత కోటాను వెంటనే విడుదల చేయాలి.**
**ఆత్మ కమిటీ చైర్మన్,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి.**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి (కురవి) సెప్టెంబర్02 (ప్రభ):** స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని ఆత్మ కమిటీ చైర్మన్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపు నిచ్చారు. సిపిఐ కురవి మండలం కార్యవర్గ సమావేశం పార్టీ కార్యాలయంలో తురక రమేష్ అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెల మూడో వారంలో వచ్చే అవకాశం ఉన్నందున పార్టీ శ్రేణులు తగురీతిలో సమాయత్తం కావలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవకతవకలపై విచారణ జరిపిన పిసి ఘోష్ నివేదిక బి.ఆర్.ఎస్ అవినీతిని తేట తెల్లంతో చర్యలు తీసుకునే అవకాశం ఉన్నా మరింత పారదర్శకత కోసం సిబిఐ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం కోరడం స్వాగతించవలసిన విషయమని అన్నారు. రైతులు యూరియా దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్న క్రమం లోహాహాకేంద్రం ప్రభుత్వం రాష్ట్రా న్ని అభాసపాలు చేయాలని కుయుక్తుల్ని,లాలూచీ రాజకీయాలను మానుకొని,రాష్ట్రాని కి న్యాయంగా కేటాయించాల్సిన యూరియా వెంటనే విడుదల చేసి తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న,బుడమ వెంకన్న,దొంతు రామ్మూర్తి, కన్నె వెంకన్న,రవి,బోల్లు వెంకన్న,కలగూర నాగరాజు, రేపకుల ఉపేందర్,యాలాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**రొంపిచర్ల (ప్రభ ప్రతినిధి):-** చిన్న గొట్టిగల్లు మండలం, భాకరాపేటలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బాణాసంచాలతో భారీ కేక్ ను కట్ చేసి వేడుక నిర్వహించారు. శ్రీ ముత్యాలమ్మ ఆలయంలో పవన్ కళ్యాణ్ పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించి 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర మనోహర్, మండల పార్టీ అధ్యక్షులు దూది జస్వంత్, రూపేష్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వినోద్, రాజశేఖర్, జయశంకర్, సతీష్, గణేష్, మురళి, మహేష్, విజయ్, సుమంత్, నిరంజన్, తయారమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వరుసగా రెండో ఏడాది గణేశ్ విగ్రహం స్పాన్సర్ చేసిన యెనికపల్లి కౌశిక్ యాదవ్.



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి/ సెప్టెంబర్02 (ప్రభ):**మహబూబాబాద్ మున్సి పాలిటీ పరిధిలోని 17వ వార్డు రాజీవ్ నగర్ కాలనీలో ఘనంగా వినాయక చవితి సంబురాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గణేశ్ విగ్రహాన్ని వరుసగా రెండో సంవత్సరం యెనికపల్లి కౌశిక్ యాదవ్ స్పాన్సర్ చేయగా,ఆయన తన తల్లి యెనికపల్లి సుజాత తో కలిసి విగ్రహ ప్రాణప్రతిష్టాపన పూజ నిర్వహించారు. యెనికపల్లి కుటుంబం తరపున యెనికపల్లి సాంబశివ రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు మరియు మట్టి విగ్రహాలు పంపిణిచేశారు. ఈసారి కూడా గణేశ్ ఉత్సవంలో ప్రత్యేక హారతీ,భజనలు,సాంస్కృతిక కార్యక్రమాలు,వంటివి నిర్వహించారు. మంగళవారం జరిగిన మన అన్నదాన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువత అధ్యాక్షులు యాళ్ళ మురళీధర్ రెడ్డి, బిజెపి నాయకులు దారి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. భక్తులందరూ పాల్గొని వినాయ కుని ఆశీర్వాదం పొందవలసిం దిగా నిర్వాహకులు కోరుతు న్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంటా ఉత్సవ కమిటీ సభ్యు లు మరియు భక్తులు,తదిత రులు పాల్గొన్నారు.



# కలెక్టర్ కార్యాలయంలో విజయవాడ ఉత్సవ్ పై జిల్లా అధికారులతో సమావేశం



**ప్రభా ప్రతినిధి విజయవాడ** విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నవ్య రాజధాని అమరావతి పేరు ప్రతిష్టలు పెరిగేలా సమష్టి కృషితో విజయవాడ ఉత్సవ్‌ను నిర్వహిద్దామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఏవీఎస్ రెడ్డి వీసీ హాల్‌లో విజయవాడ ఉత్సవ్‌పై జరిగిన సమావేశంలో మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్‌వీ రాజేశేఖరబాబు, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం.. వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ విజయవాడ నగర ఆధ్యాత్మిక, సాంస్కృతిక, పర్యాటక సౌరభాలను రాష్ట్రం, జాతీయ స్థాయిలో వెదజల్లేలా విజయవాడ ఉత్సవ్‌ను నిర్వహిద్దామని పేర్కొన్నారు. ఈ ఉత్సవాల ద్వారా సాంస్కృతిక సంప్రదాయాల వారసత్వ సంపదను భావితరాలకు అందించేందుకు వీలుంటుందన్నారు. ప్రణాళిక పటిష్టంగా ఉంటే కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లొచ్చని.. అందుకే సమష్టి కృషితో సన్నద్ధత దిశగా కదులుదామన్నారు. నగరంలో తొలిసారిగా భారీఎత్తున కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో అన్ని విధాలా అంచనాలను సిద్ధం చేసుకొని అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందన్నారు. దసరా ఉత్సవాలకు పెద్దఎత్తున రాష్ట్రంతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున భక్తులు రానున్నారని.. ఇదే సమయంలో విజయవాడ ఉత్సవ్‌ను నిర్వహించనున్న నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించాలని మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ మైసూరు ఉత్సవాల తరహాలో విజయవాడలో విజయవాడ ఉత్సవ్ జరగనుందని.. దసరా ఉత్సవాలతో పాటు భక్తులకు ఈ ఆధ్యాత్మిక పర్యటన మధురానుభూతులు మిగిల్చేలా పర్యాటకానికి కూడా కొత్త ఊపు తెచ్చేలా ఉత్సవ్ ఉంటుందన్నారు. ఉత్సవాల విజయవంతానికి సమన్వయ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రం, పున్నమిఘాట్, గొల్లపూడి ఎగ్జిబిషన్ వేదిక తదితరాల్లో పటిష్ట ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందన్నారు. హోల్డింగ్ ప్రాంతాల ఏర్పాటు, పటిష్ట భద్రత, నగర సుందరీకరణ, తాగునీరు, పారిశుద్ధ్యం, సీసీ కెమెరాలు, డ్రోన్లతో నిఘా, ఫుడ్ కోర్టుల ఏర్పాటు, హెలీ టూరిజం, వాటర్ స్పోర్ట్స్, సంప్రదాయ కళా ప్రదర్శనలు తదితరాలపై సమావేశంలో చర్చించి చేయాల్సిన ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్స్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన ఈవో శీనా నాయక్, డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# ఐఎఫ్టియు ఆధ్వర్యంలో సెప్టెంబర్ 7న చలో హైదరాబాద్ సదస్సు విజయవంతం చేయాలి.

**తొర్రూరు డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ఎస్.కె సాజన్ పాషా.**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి (నరసింహులపేట) సెప్టెంబర్02 (ప్రభ):**నరసింహులపేట మండలం పడమటిగూడెం గ్రామంలోఐ.ఎఫ్.టి.యు ఆధ్వర్యంలో సెప్టెంబర్ 7న చలో హైదరాబాద్ సదస్సు విజయవంతం చేయాలని కోరుతూ. వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్ సురేష్ అధ్యక్షతన జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఎస్.కే సాజన్ పాషా పాల్గొని మాట్లాడుతూ. రాష్ట్రంలో కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర స్థాయి సదస్సున సెప్టెంబర్ 7న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని యొక్క సదస్సులో అధిక సంఖ్యలో అన్ని రంగాల కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం లో ఐ.ఎఫ్.టి.యు నాయకులు దేవతమ్మ,సురేష్,వెంకన్న, గణేష్,స్వరూప,ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.